RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:101 MONDAY ,SEPTEMBER 21,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :101 సోమవారం , సెప్టెంబర్ 21, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# నిజాం ఆస్తుల కంటే

## కేసీఆర్ కుటుంబ ఆస్తులే ఎక్కువ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:** బీఆర్ఎస్ నేతలకు చెందినవని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్న భూముల పరిశీలనలో భాగంగా ఇవాళ రంగారెడ్డి జిల్లా అజీజ్‌నగర్‌లోని హరీశ్‌రావు ఫామ్‌హౌస్‌ను సందర్శించారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో లేని ఆస్తులు ఇప్పుడెలా వచ్చాయని ప్రశించారు. బీఆర్ఎస్ నేతలకు చెందినవని ఆరోపిస్తూ, ఆ భూముల నిజాలు నిగ్గుతేల్చేందుకు కాంగ్రెస్? నేతలు గత రెండు రోజులుగా బృందంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా హస్తం పార్టీ ప్రజాప్రతినిధులు రంగారెడ్డి జిల్లా అజీజ్‌నగర్‌లోని హరీశ్‌రావు ఫామ్‌హౌస్‌ను సందర్శించారు. మూడోరోజు క్షేత్రస్థాయి భూముల పరిశీలనలో భాగంగా నగరంలోని ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పర్యటించారు. పేదలకు పంచాలి తాము ఫామ్‌హౌస్‌లోకి వెళ్లలేదని, ప్రజలకు తెలియజేయాలనే ఇక్కడికి వచ్చామని మల్లు రవి తెలిపారు. పేదల నుంచి అసైన్డ్ భూములను గుంజుకుని ఫామ్‌హౌస్‌లు కట్టారని, **మిగతా 2లో**






# తెలంగాణ ప్రగతి రథచక్రం రేవంత్ రెడ్డి

## ప్రజాపాలనతో సరికొత్త చరిత్ర..!

- మహాలక్ష్మి పథకం: మహిళా లోకానికి ఆత్మగౌరవ కిరీటం
- అన్నదాతకు అండగా.. వ్యవసాయానికి మహర్దశ
- యువతకు ఉజ్వల భవిష్యత్తు: పారదర్శక ఉద్యోగాల జాతర
- ప్రజల చెంతకే కార్పొరేట్ వైద్యం, మెరుగైన విద్య

**తెలంగాణపత్రికప్రతినిధి హైదరాబాద్:** తెలంగాణ గడ్డపై ప్రజాస్వామ్య ఫలాలు ప్రతి ఇంటి గడపకూ చేరుకుంటున్న తీరు అద్భుతం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో ఏర్పాటైన ప్రభుత్వం, సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ అడుగులు వేస్తోంది. ఏ ఒక్క వర్గానికీ పరిమితం కాకుండా, సమాజంలోని ప్రతీ రంగాన్ని స్పృశిస్తూ సాగుతున్న ఈ ప్రయాణం... దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలుస్తో ంది. ఇటు సంక్షేమ పథకాలను పకడ్బ ందీగా అమలు చేస్తూనే, అటు రాష్ట్రాన్ని భవిష్యత్తు తరాలకు అనుగుణంగా తీర్చి దిద్దుతున్న రేవంత్ సర్కార్ ప్రస్థానంలో ముఖ్య ఘట్టాలు ఇవిగో... ఇంటికి వెలుగులద్దే ఇల్లాలికి పెద్దపీట వేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెచ్చిన మహాలక్ష్మి పథకం అసాధారణ మార్పును తెచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా కోట్లాది మంది మహిళల దైనందిన జీవితంలో ఆర్థిక భారం పూర్తిగా తొలగిపోయింది. ఇది కేవలం ఉచిత ప్రయాణం మాత్రమే కాదు, మహిళల ఆత్మగౌరవానికి, స్వావలంబనకు అద్దం పట్టే మహోజ్వల **మిగతా 2లో**



# కేటీఆర్.. నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడు

## మంత్రి కోమటిరెడ్డి తీవ్ర హెచ్చరిక..!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:** బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్‌పై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేటీఆర్ తన మాటలను అదుపులో ఉంచుకోవాలని, నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని గట్టిగా హెచ్చరించారు. ఫామ్‌హౌస్‌లు, కబ్జాకు గురైన భూములకు సంబంధించిన అంశాలపై మంత్రి కోమటిరెడ్డి స్పందిస్తూ.. గత ప్రభుత్వ హయాంలో కొల్లగొట్టిన ప్రభుత్వ భూములను రికవరీ చేస్తే తప్పేమిటని ప్రశ్నించారు. ఆక్రమణలకు గురైన సర్కారు భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని, అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే

## ప్రమాదకరం

అవకాశం ఉన్నా కరెంట్ ఇవ్వకుండా లేని కరవును సృష్టిస్తున్నారంటూ హరీశ్ రావు ఫైర్

24 గంటల కరెంట్ పోయి 6-7 గంటలకే పరిమితమైందని విమర్శలు

మూడు పంటల నుంచి రైతుబంధు పెండింగ్‌లో పెట్టారని ఆరోపణ



**తెలంగాణ పత్రిక:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రకృతి విపత్తు అయిన ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకం గానే కరెంట్ కోతలు విధిస్తూ, నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని, **మిగతా 2లో**



# దళితుల భూముల్లో అంగుళం కూడా తీసుకోం

- కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణ నేపథ్యంలో దళిత రైతులకు నోటీసులు
- దళితుల భూములపై మంత్రి పొంగులేటి భరోసా
- భూ రికార్డుల పరిశీలన హక్కుల పరిరక్షణకేనని, భూసేకరణ కాదని వివరణ
- కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- దళితులు, గిరిజనుల భూ హక్కులకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ

**తెలంగాణ పత్రిక:** రాష్ట్రంలోని దళితుల భూముల్లో అంగుళం కూడా ప్రభుత్వం తీసుకోదని, వారి భూములకు పూర్తి భద్రత కల్పిస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం స్పష్టం చేశారు **మిగతా 2లో**

# నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు



- కొడంగల్‌లో పాంచజన్య సంకల్ప సభ
- కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా.. నేను ఎవరి బాణాన్ని కాదు అంటూ కవిత వ్యాఖ్యలు
- అధికారానికి దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని నేనని వ్యాఖ్య
- యువత, బహుజనుల కోసం ఎవరితోనైనా పోరాడుతానని ప్రకటన
- అక్షరాస్యత విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన కవిత

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# తెలంగాణ ప్రగతి రథచక్రం రేవంత్ రెడ్డి ప్రజాపాలనతో సరికొత్త చరిత్ర..!

తెలంగాణ గడ్డపై ప్రజాస్వామ్య ఫలాలు ప్రతి ఇంటి గడపకూ చేరుకుంటున్న తీరు అద్భుతం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో ఏర్పాటైన ప్రభుత్వం, సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ అడుగులు వేస్తోంది. ఏ ఒక్క వర్గానికీ పరిమితం కాకుండా, సమాజంలోని ప్రతీ రంగాన్ని స్పృశిస్తూ సాగుతున్న ఈ ప్రయాణం... దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలుస్తోంది. ఇటు సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూనే, అటు రాష్ట్రాన్ని భవిష్యత్తు తరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్న రేవంత్ సర్కార్ ప్రస్థానంలో ముఖ్య ఘట్టాలు ఇవిగో...

**1. మహాలక్ష్మి పథకం: మహిళా లోకానికి ఆత్మగౌరవ కిరీటం**

ఇంటికి వెలుగులద్దే ఇల్లాలికి పెద్దపీట వేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెచ్చిన మహాలక్ష్మి పథకం అసాధారణ మార్పును తెచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా కోట్లాది మంది మహిళల దైనందిన జీవితంలో ఆర్థిక భారం పూర్తిగా తొలగిపోయింది. ఇది కేవలం ఉచిత ప్రయాణం మాత్రమే కాదు, మహిళల ఆత్మగౌరవానికి, స్వావలంబనకు అద్దం పట్టే మహోజ్వల నిర్ణయం.

**2. అన్నదాతకు అండగా.. వ్యవసాయానికి మహర్దశ**

తెలంగాణ అన్నపూర్ణగా వెలగడానికి రేవంత్ సర్కార్ ఇస్తున్న ప్రాధాన్యత అనన్యసామాణ్యం. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించడమే కాకుండా, కష్టకాలంలో ఉన్న రైతన్నకు అండగా నిలుస్తోంది. వ్యవసాయాన్ని పండుగలా మార్చాలన్న లక్ష్యంతో, ప్రతి గింజకూ సరైన మద్దతు ధర దక్కేలా, సకాలంలో వనరులు అందేలా తీసుకుంటున్న చర్యలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారుతున్నాయి.

**3. యువతకు ఉజ్వల భవిష్యత్తు: పారదర్శక ఉద్యోగాల జాతర**

నిరుద్యోగ యువత కలలను నిజం చేస్తూ ఎలాంటి వివాదాలకు తావులేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది. గ్రూప్-1 నుంచి గ్రూప్-4 వరకు నియామకాలను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసి యువతకు అంతులేని భరోసానిచ్చింది. అలాగే, రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఫ్యూచర్ సిటీలు, నెట్-జీరో స్మార్ట్ సిటీల రూపకల్పనతో ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలకు బాటలు వేస్తున్నారు.

**4. ప్రజల చెంతకే కార్పొరేట్ వైద్యం, మెరుగైన విద్య**

వైద్య రంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కోట్లతో ఉస్మానియా వంటి ప్రతిష్ఠాత్మక ఆసుపత్రుల ఆధునీకరణకు శ్రీకారం చుట్టింది. ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందాలనే సమున్నత లక్ష్యంతో ఇటు వైద్య రంగం, అటు 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' ద్వారా విద్యా రంగానికి మహర్దశ తెచ్చి, భావి భారత పౌరులకు బంగారు బాటలు వేస్తున్నారు.

**సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులు: ప్రజల గుండెల్లో రేవంత్ రెడ్డి ప్రజాపాలన!**

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి క్షణం ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తూ, మాట తప్పని మడమ తిప్పని నాయకుడిగా రేవంత్ రెడ్డి సాగిస్తున్న ప్రయాణం చారిత్రాత్మకం. అణచివేతలను ఎదిరించిన తెలంగాణ గడ్డపై, ఇప్పుడు ప్రతి ఇంటిలోనూ చిరునవ్వులు పూయిస్తున్న ఈ ప్రజాపాలన ప్రగతి ప్రస్థానం నిత్యం వర్ధిల్లుతూనే ఉంటుంది!

# నిజాం ఆస్తుల కంటే కేసీఆర్ కుటుంబ ఆస్తులే ఎక్కువ

2004 ఎన్నికల అఫిడవిట్?లో లేని ఆస్తులు ఇప్పుడెలా వచ్చాయని ప్రశించారు.బీఆర్ఎస్ నేతలకు చెందినవని ఆరోపిస్తూ, ఆ భూముల నిజాలు నిగ్గుతేల్చేందుకు కాంగ్రెస్? నేతలు గత రెండు రోజులుగా బృందంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా హస్తం పార్టీ ప్రజాప్రతినిధులు రంగారెడ్డి జిల్లా అజీజ్‌నగర్‌లోని హరీశ్‌రావు ఫామ్‌హౌస్‌ను సందర్శించారు. మూడోరోజు క్షేత్రస్థాయి భూముల పరిశీలనలో భాగంగా నగరంలోని ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్? కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పర్యటించారు.

**పేదలకు పంచాలి**

తాము ఫామ్‌హౌస్‌లోకి వెళ్లలేదని, ప్రజలకు తెలియజేయాలనే ఇక్కడికి వచ్చామని మల్లు రవి తెలిపారు. పేదల నుంచి అసైన్డ్ భూములను గుంజుకుని ఫామ్‌హౌస్‌లు కట్టారని, అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని కోరారు. 11 జీవో నిబంధనలను తుంగలో తొక్కి ఫామ్‌హౌస్ నిర్మాణం చేపట్టారని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. 2004 ఎన్నికల అఫిడవిట్?లో లేని ఆస్తులు ఇప్పుడు ఉన్నట్టుండి ఎలా వచ్చాయని ప్రశించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల పాలనలో అప్పుల పాలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో ఎన్ని అక్రమాలు జరిగాయో ప్రజలకు తెలియజేసేందుకే క్షేత్రస్థాయి పర్యటన చేపట్టినట్లు వివరించారు. 450 ఎకరాలకు పైగా ఉన్న భూముల వివరాలు తెలంగాణ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. "ఇప్పుడు మీకున్న ఆస్తులు అఫిడవిట్‌లో ఎందుకు లేవు? కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పులపాలైంది. 76 సర్వే నంబర్‌లోని ఫామ్‌హౌస్‌ను హరీశ్‌రావు కొన్నారు. ఇన్ని ఆస్తులు కొనడానికి డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి? కాళేశ్వరం డబ్బులతోనే ఆస్తులు కొన్నారా? కేసీఆర్ కుటుంబసభ్యుల వద్ద వందల ఎకరాలకు పైగా భూమి ఉంది. అసైన్డ్ భూములను ఎలా కొంటారు? పదేళ్ల క్రితం రూ.13 లక్షలకు అమ్మిన భూమిని ఇప్పుడు మీకేందుకు రూ.2 లక్షలకు అమ్మారు? ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ సీఎంకు ఇన్ని ఫామ్‌హౌస్‌లు లేవు. మీ ఆస్తులపై తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలి" - చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎంపీ

**భూమిని కబ్జా చేయాలని కేసీఆర్ చూశారు**

నిజాం ఆస్తుల కంటే మాజీ సీఎం కేసీఆర్ కుటుంబ ఆస్తులే ఎక్కువని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆ ఆస్తులన్నీ ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే భూముల పరిశీలనకు వచ్చామన్నారు. కేటీఆర్?కు 2009లో లేని ఆస్తులు ఇప్పుడెలా వచ్చాయని ప్రశ్నించారు. హరీశ్?రావుకు ఉద్యమ సమయంలో లేని ఫామ్?హౌస్ ఇప్పుడు ఎలా వచ్చిందో చెప్పాలని డిమాండ్? చేశారు. కేసీఆర్ ఫామ్?హౌస్ పక్కన ఉన్న 300 ఎకరాల అసైన్డ్ భూములను దళితులకు ఎందుకు పంచలేదని నిలదీశారు. ఆ భూమిని కబ్జా చేయాలని కేసీఆర్ చూశారని ఆరోపించారు. "నిజాం ఆస్తుల కంటే కేసీఆర్ కుటుంబ ఆస్తులే ఎక్కువ. ఈ ఆస్తులన్నీ మీ తాతల నుంచి వచ్చాయా? కేటీఆర్‌కు 2009లో లేని ఆస్తులు ఇప్పుడు ఎలా వచ్చాయి? ఫిరంగి కాల్వ మీద జన్వాడ ఫామ్‌హౌస్ కట్టారు. ఉద్యమ సమయంలో లేని ఫామ్‌హౌస్ హరీశ్‌రావుకు ఇప్పుడు ఎలా వచ్చింది?. కేసీఆర్ ఫామ్‌హౌస్ పక్కన ఉన్న 300 ఎకరాల అసైన్డ్ భూములను దళితులకు ఎందుకు పంచలేదు? చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎంపీ

# దళితుల భూముల్లో అంగుళం కూడా తీసుకోం



రాష్ట్రంలోని దళితుల భూముల్లో అంగుళం కూడా ప్రభుత్వం తీసుకోదని, వారి భూములకు పూర్తి భద్రత కల్పిస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం స్పష్టం చేశారు. దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజల ప్రభుత్వ విధానం కాదని ఆయన తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దళితుల భూములకు పూర్తి రక్షణ కవచంగా నిలుస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ఆశీస్సులతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పొంగులేటి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రధాన ప్రాధాన్యతలని అన్నారు. భూసంస్కరణలు, భూ పంపిణీ వంటి చారిత్రక నిర్ణయాలతో నిరుపేద దళితులకు భూములు ఇచ్చి హక్కులు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో సుమారు 25 లక్షల ఎకరాల భూమిని దళితులకు, 2 లక్షల ఎకరాల పోడు భూములను గిరిజనులకు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేసిన 'దొర' కేసీఆర్ మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై విచారణ జరుపుతామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో ఈ వివాదం మొదలైంది. ఈ ఫామ్‌హౌస్ దాదాపు 700 ఎకరాల్లో విస్తరించి ఉందని, అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎర్రవల్లి గ్రామానికి చెందిన 120 మంది దళిత రైతులకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. భూ యాజమాన్య హక్కులకు సంబంధించిన పత్రాలతో హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొనడంతో దళితుల్లో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. "ప్రభుత్వం మీ భూమిలో అంగుళం కూడా తీసుకోదు. మీ భూములను స్వాధీనం చేసుకునే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో ఎలాంటి భయం, ఆందోళన అవసరం లేదు. ప్రజల ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని దళితులకు భరోసా ఇచ్చారు. భూ రికార్డుల పరిశీలన, సర్వే, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను భూములు లాక్కోవడంగా చూడటం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రజల భూ హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, వివాదాలను పరిష్కరించడం, వారి హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. కొంతమంది శక్తిమంతమైన వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తూ భయాందోళనలు సృష్టిస్తున్నారని మంత్రి ఆరోపించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే ప్రమాదకరం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రకృతి విపత్తు అయిన ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కరెంట్ కోతలు విధిస్తూ, నీళు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని, రాష్ట్రంలో లేని కరవును సృష్టిస్తోందని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్వేలన్నీ కేసీఆర్‌కు అనుకూలంగా ఉన్నాయని, అందుకే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే రాక్షస పాలన సాగిస్తోందని విమర్శించారు. "అవకాశం ఉన్నప్పటికీ విద్యుదుత్పత్తి చేయకుండా బొగ్గు కొరత అనే సాకుతో కరెంట్ కోతలు విధిస్తున్నారు. కేసీఆర్ గారి హయాంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తే.. ఇప్పుడు కేవలం 6-7 గంటల నాణ్యత లేని విద్యుత్ మాత్రమే వస్తోంది. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. కృష్ణా నదిలో నీళ్లున్నా కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి లిఫ్టులను ఆన్ చేయడం లేదు," అని హరీశ్ రావు మండిపడ్డారు. మూడు పంటల నుంచి రైతుబంధు నిధులు విడుదల చేయలేదని, కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఆపలేదని గుర్తుచేశారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిపై ప్రమాణం చేసి కూడా సీఎం రేవంత్ రెడ్డి దేవుణ్ని మోసం చేశారని ఆరోపించారు. బాండ్ పేపర్లపై ఇచ్చిన 420 హామీలు, గొర్రెల పంపిణీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ఊసే లేదని విమర్శించారు. తనను ప్రశ్నించినందుకు పిట్ట బెదిరింపులకు పాల్పడితే భయపడేది లేదని, ఆయన సంగతి చూస్తామని హెచ్చరించారు. 'కేసీఆర్‌పై బురద చల్లితే రైతులకు న్యాయం జరగదు. పాలించడం చేతకాకపోతే నుదుటిపై 'నామమ్' రాసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని హరీశ్ రావు హితవు పలికారు.

# నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు

తాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యువత, బహుజనుల హక్కుల కోసం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌తో అయినా కొట్లాడటానికి సిద్ధమని ఆమె ప్రకటించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఆదివారం నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు ముందు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్న కవిత, తన రాజకీయ వైఖరిని వివరిస్తూ ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "నన్ను కాంగ్రెస్ వదిలిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు, కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు బీజేపీ బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై నుంచి నేను ఒక్కటే చెబుతున్నా. నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని. యువజనుల యుద్ధ నినాదాన్ని. అంబేడ్కర్ వాదాన్ని, మహాత్మ జ్యోతిబా ఫులే ఆత్మగౌరవ నినాదాన్ని నేను" అని కవిత ఉద్ఘాటించారు. ఒక మహిళ ఎవరి మద్దతు లేకుండా రాజకీయంగా నిలబడగలదని నిరూపించేందుకే ఇక్కడికి వచ్చానని, ప్రజలు తనకు ధైర్యం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కవిత విమర్శలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్ఘానిస్తాన్‌తో సమానంగా ఉందని, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన రేవంత్ రెడ్డి అప్పుడు ఏం చేశారని నిలదీశారు. దేశంలో మహిళలను మహరాణులుగా కీర్తిస్తారని, కానీ వంటింట్లోని గిన్నెల మీద కూడా మగవాళ్ల పేర్లే ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. 29 రాష్ట్రాలున్న దేశంలో కేవలం ఒక్క రాష్ట్రానికి మాత్రమే మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. బహుజనులు, మహిళలు, యువత రాజకీయంగా ఎదిగేందుకు తన పోరాటం కొనసాగుతుందని కవిత తెలిపారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచన..

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉండటంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని ఆదివారం విడుదల చేసిన బులెటిన్‌లో స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే, ఆది, సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం ఉదయం ఉత్తర అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం, పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ఇది సోమవారం (సెప్టెంబర్ 21) నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా, మంగళవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. బుధవారం ఉదయానికి ఈ వాయుగుండం ఉత్తర ఆంధ్రప్రదేశ్-దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలోకి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో సెప్టెంబర్ 24న తెలంగాణలోని మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ ప్రత్యేకంగా హెచ్చరించింది.

# పడకల్ మాజీ సర్పంచ్ లట్టుపల్లి నరహరి రెడ్డి మృతి

**-మృతదేహానికి నివాళులర్పించిన పడకల్ సర్పంచ్ డోకురి సునీత ప్రభాకర్ రెడ్డి...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) । సెప్టెంబర్ 29

ఆమనగల్ బ్లాక్ పరిధిలోని తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లట్టుపల్లి నరహరి రెడ్డి మృతి చెందారు. ఆయన మృతికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేశారు.నరహరి రెడ్డి మృతదేహానికి పడకల్ గ్రామ సర్పంచ్ డోకురి సునీత ప్రభాకర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.నరహరి రెడ్డి గత నాలుగు దశాబ్దాలుగా



ప్రజా జీవితంలో కొనసాగుతూ నాలుగు సార్లు గ్రామ సర్పంచ్‌గా, మండల పరిషత్ అధ్యక్షుడిగా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వివిధ హోదాల్లో సేవలందించారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేశారని పలువురు గుర్తు చేసుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నాయకులు, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అందరితో కలిసిమెలిసి ఉండేవారని మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా జీవితంలో నరహరి రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు నరహరి రెడ్డి మృతికి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తలకొండపల్లి నాయకులు గట్ల కేశవరెడ్డి, యాట నరసింహ, శ్రీనివాస్ రెడ్డి గూడూరు తదితరులు ఉన్నారు.

# ఘనంగా ముగిసిన మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు

జయశంకర్ భూపాలా పల్లి ప్రతినిధి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్:20

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు. విజయవంతంగా ముగిసినట్లు ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుండెల్లి రాజయ్య తెలిపారు. మండలంలోని అవివిధ పాఠశాల అండర్ 14 బాలబాలికలు ,150 మంది హాజరైనారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు భాగ్యశ్రీ ,ముఖ్య అతిథులుగా విచ్చేసిన యూత్ ఫర్ సేవ సంస్థ సభ్యులు పోలినేని రామారావు , మాట్లాడుతూ క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు నాయకత్వ



లక్షణాలు, క్రీడా స్ఫూర్తి, ఓర్పు, క్రమశిక్షణ, అలవాడతాయని ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరిగా చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యలో అన్వేషించే గుణం ప్రశ్నించే గుణం ఎందుకు ఏమిటి ఎలా అనే ప్రశ్నలు సంధించుకొని జవాబులు రా పట్టుకోగలిగితే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చునని సూచించారు. ఈ సందర్భంగా పిడిల అందరిని అభినందించారు రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొని మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , పీడీలు రాజయ్య సందీప్, మహేష్,సంతోష్,అజయ్ కార్తీక్, సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు , వెంకన్న, సురేందర్, అనిల్ కుమార్, కుమారస్వామి, ప్రవీణ్, రాజు, కళ్యాణి, లలిత, పద్మ, శ్రీ కల సీనియర్ క్రీడాకారుడు రాజు , కమలాకర్,విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# కొడవటంచ స్వామి దేవాలయంలో శరవేగంగా అభివృద్ధి పనులు..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)20 సెప్టెంబర్

జయశంకర్ భూపాలా పల్లి నియోజకవర్గం కొడవటంచ స్వామి దేవాలయంలో కొనసాగుతున్న కోనేరు నిర్మాణ పనులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కోనేరు నిర్మాణ ప్రణాళికను పరిశీలిస్తూ, పనుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కోనేరు నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే



అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. కొడవటంచ స్వామి దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని, ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేసి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఆయన సూచించారు.

# తాండ్రలో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**-లబ్ధిదారులకు కార్డులు అందజేసిన కూచాడి శ్రీహరిరావు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

మామడ మండలంలోని తాండ్ర గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు హాజరై అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కూచాడి శ్రీహరిరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాపాలనను కొనసాగిస్తోందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ రేషన్



సరుకులు సులభంగా అందడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు వీలు కలుగుతుందని శ్రీహరిరావు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రజల సంక్షేమం, పేద కుటుంబాలకు అండగా నిలవడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన కుటుంబాలకు ఆహార భద్రత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, తాండ్ర గ్రామ సర్పంచ్ కస్తూరి భాస్కర్ తాండ్ర ఉప సర్పంచ్ రాథోడ్ సూషేన్ ,గయద్ పల్లి గ్రామ సర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాథోడ్ సంతోష్, మొండిగుట్ట గ్రామ సర్పంచ్ భీమేష్ వస్తాపూర్ సర్పంచ్ భూమారెడ్డి,బురుగుపల్లి సర్పంచి భూమన్న,గొండుగూడ సర్పంచు భీంరావు, మాజీ ఎంపీపీ జైసింగ్,మాజీ ఎంపీటీసీ అన్వర్ కిషన్రావుపేట్ సర్పంచ్ రాథోడ్ వసంత్,పొన్కల్ గంగారెడ్డి,కైరి రాకేష్ గౌడ్,బాదావత్ రమేష్,సాయగౌడ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సీతానగర్ లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడి

**-107 గ్రాముల అల్ప్రా జ్వరం స్వాధీనం**

**-వ్యక్తి అరెస్ట్.. కేసు నమోదు**



పాపన్నపేట, సెప్టెంబర్ 20:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలంలోని సీతానగర్ గ్రామంలో ఎక్సైజ్ శాఖ టాస్క్ ఫోర్స్ అధికారులు దాడి నిర్వహించి 107 గ్రాముల అల్ప్రాజోలం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ దాడిలో సిబ్బంది జీవన్, పుండరీకం, వహీద్, స్రవంతి ఉన్నారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా సుధా టీచర్లు

**-ఉత్తమ అవార్డు గ్రహీతలు పోలాస దిలీప్ కుమార్, గంగారపు విజయ్ కుమార్**

పాలకుర్తి,సెప్టెంబర్ 20(తెలంగాణ పత్రిక):

ఉపాధ్యాయుడు అంటే సామాన్యుడు కాదు అన్ని రంగాలను అభివృద్ధి చేసే బావి భారత నిర్మాతలు. ఉపాధ్యాయుల నిర్విరామ కృషి గుర్తించి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇస్తుంటారు. గత కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులను ఎన్నిక చేసి అవార్డులను ప్రధానం చేశారు. పాలకుర్తి మండలం సుధా టెక్నో స్కూల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న పోలాస దిలీప్ కుమార్ తెలుగు, గంగారపు విజయ్ కుమార్ ఇంగ్లీష్ లను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులతో సత్కరించారు. ఈ అవార్డులు రావడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.







# ఘనంగా వినాయకుని శోభ యాత్ర

**-సంస్కృతిక పాటలతో అలరించిన శిశుమందిర్ విద్యార్థులు**



ముధోల్:20సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలుగా ఏడు రోజులుగా భక్తి శ్రద్ధలతో మట్టి వినాయకుని పూజలను నిర్వహించారు. ఆదివారం వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లు వినాయకుని శోభ యాత్ర గ్రామంలోని ప్రధాన వీధిలో గుండా సంస్కృతిక కార్యక్రమాలతో భజనలతో ఊరేగింపు చేపట్టారు. దీంతో పాఠశాల విద్యార్థులు, ఆచార్యులు సంస్కృతిక భజన పాటల పైన నృత్యాలు చేయడంతో పలువురుని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు మాట్లాడుతూ పర్యావరణానికి పరిరక్షణకు హాని కలగ కుండా మట్టితో చేసిన వినాయకుని పాఠశాలలో ప్రతిష్టించి పూజలను నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఆచార్యులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది అనంతరం స్థానిక చెరువుల్లో వినాయకుని నిమజ్జనం చేశారు.

# సూర్యాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం.. వోల్వో కారు దగ్ధం

సూర్యాపేట, సెప్టెంబరు 20, తెలంగాణ పత్రిక: జిల్లా ప్రతినిధి:

సూర్యాపేట మండలం పిల్లలమర్రి ఫ్లైఓవర్ సమీపంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 365బీ జాతీయ రహదారిపై అదుపుతప్పిన వోల్వో కారు డివైడర్‌ను ఢీకొనడంతో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. కారులో ఉన్న వ్యక్తి మంటల్లో చిక్కుకుని సజీవ దహనమైనట్లు పోలీసులు తెలిపారు.



కారు నంబర్ ప్లేట్ సైతం కాలిపోవడంతో మృతుడి, వాహనం వివరాలు గుర్తించడం కష్టంగా మారింది. సూర్యాపేట రూరల్ ఎస్ఐ ఎం. అనిల్ కుమార్ రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. టోల్ ప్లాజాల సీసీ కెమెరాలను పరిశీలిస్తూ మృతుడి వివరాలు, ప్రమాదానికి గల కారణాలను పోలీసులు ఆరా తీస్తున్నారు.

# నేరేడుచెర్లలో ఆత్మీయ కలయిక



సూర్యాపేట,నేరేడు చెర్ల, సెప్టెంబరు 20, తెలంగాణ పత్రిక: జిల్లా ప్రతినిధి:

నేరేడు చెర్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కోనతం సత్యనారాయణ రెడ్డిను బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పలు అంశాలపై చర్చించారు. పార్టీ కార్యకలాపాలు, ప్రస్తుత పరిస్థితులపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం..

**-ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి...**

తెలంగాణ పత్రిక । సెప్టెంబర్ 20 । కల్వకుర్తి ప్రతినిధి



కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన కాశ మౌని పరశురాముల చారి ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు విషాదంలో మునిగిపోయారు.ఈ విషయం తెలుసుకున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి, వారి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్, సర్పంచ్ జల్లెల్ల పద్మ కృష్ణ యాదవ్, ఉప సర్పంచ్ మున్య నాయక్, బైరాపురం తిరుపతయ్య, వార్డు సభ్యులు యముకంటి వెంకటేష్, శెట్టిపల్లి లోకేష్, నీరటి శేఖర్, పాలారి పర్వతాలు, ఎముకంటి శ్రీశైలం, జల్లెల్ల మొగులాల్, బొడ్డుపల్లి సురేష్ తదితర ముఖ్య నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.మృతుని కుటుంబానికి పలువురు నాయకులు, గ్రామస్థులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## లక్కీడ్రా లడ్డును దక్కించుకున్న భక్తుడు

ముధోల్:20సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని చైతన్య యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అఖండ బ్రహ్మచారి గణేష్ మండలి లడ్డూను భక్తుడు లక్కీ డ్రా లో దక్కించుకున్నాడు. ఏడు రోజులుగా భక్తులు భక్తిశ్రద్ధలతో గణపయ్యను పూజలను నిర్వహించారు. అఖండ బ్రహ్మచారి గణేష్ లడ్డు ను మండల కేంద్రానికి చెందిన దేశెట్టివార్ కిరణ్ ( ఫిజియోథెరపీస్ట్ వైద్యులు) లక్కీ డ్రా లో కైవసం చేసుకున్నారు.దీంతో ఆదివారం వేద పండితులు ప్రణీత్ మహారాజ్ ఆధ్వర్యంలో గణపయ్య వద్ద ప్రత్యేక పూజలను నిర్వహిం చారు. అనంతరం యూత్ అధ్యక్షు లు దప్కల్ సాయి,సభ్యులు శాలు వాతో ఘనంగా సన్మానించి కిరణ్ కు లడ్డును అందజేశారు. ఈ కార్య క్రమంలో చైతన్య యూత్ సభ్యులు బాబా, డాంగే రమాకాంత్ పటేల్, మనీష్,సాయి, చందు సింగ్, యోగే ష్ పటేల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద ఎమ్మెల్యే పూజలు



ముధోల్:20సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలో ఆదివారం గణేష్ నిమజ్జన శోభాయాత్రలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు.ముందుగా గ్రామంలోని రామ మందిరం లో ప్రతిష్టించిన సార్వజనిక్ గణేష్ వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలను చేసి హారతి కార్యక్రమంలో పాల్గొని మొక్కులను చెల్లించుకున్నారు. దీంతో పాటు గ్రామంలోని ప్రతిష్టించిన వినాయక మండపాల వద్ద కు వెళ్లి పూజలను చేశారు. ఈ సందర్భంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను శాలువాతో ఘనంగా సన్మానించా రు. అనంతరం ఆయన మాట్లాడు తూ... గణేష్ శోభాయాత్రను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు కలిసిమెలిసి శాంతియుత మార్గం లో పండుగలను జరుపుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వెంట ముధోల్ సర్పంచ్ ఏజాజ్జోదిన్, బోరిగాం సర్పంచ్ కల్లెడ కిష్టయ్య,వీడి సీ అధ్యక్షులు విట్టల్, వెంకటే ష్,మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న, నాయకులు సతీష్ రెడ్డి,తాటివార్ రమేష్,రవి కిరణ్ గౌడ్ తోపాటు తదితరులున్నారు.

## పేరుకే పల్లె దావఖాన సౌకర్యాలు శూన్యం

**-కరెంటు లేదు నీళ్లు లేవు డాక్టర్ రాడు**
**-ఇదే మార్కోడు పల్లె దావఖాన దుస్థితి**




ఆళ్లపల్లి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):



మండలం లోని మార్కోడు గ్రామంలోని పల్లె దవాఖాన దయనీయ స్థితిలో ఉంది. ప్రభుత్వం పేదల కోసం తెచ్చిన పల్లె దవాఖానలు నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి అనడానికి ఇదే నిదర్శనం.దవాఖానలో కరెంటు లేదు. పగటిపూటే లోపల చీకటిగా ఉంటుంది. ఫ్యాన్లు లెవ్వు లైట్లు లెవ్వు రోగులు ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారు.తాగడానికి నీళ్లు లేవు. ఉన్న ఒక్క మరుగుదొడ్డి కూడా తలుపులు లేక, నీళ్లు లేక వాడుకోవడానికి పనికిరావడం లేదు. మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సకాలంలో డాక్టర్ రావడం లేదు.దవాఖాన ఆవరణలో చెత్త, దుమ్ము పేరుకుపోయింది. రోజుల తరబడి శుభ్రం చేయడం లేదు.జ్వరం వస్తే దవాఖానకు వెళ్తే, అక్కడ కనీసం కూర్చోవడానికి కూడా పరిస్థితి లేదు అని మార్కోడు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మార్కోడు పల్లె దవాఖానకు మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# జనావాసాల మధ్య భారీ షెడ్డు నిర్మాణం..

**-అనుమతులు ఉన్నాయా? నిబంధనలు పాటించారా?**
**-ప్రగతినగర్ ఆదిత్యహిల్స్‌లో భారీ షెడ్డు నిర్మాణంపై స్థానికుల ఆందోళన...**
**-టౌన్‌ప్లానింగ్ అనుమతి, భూ వినియోగం, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించారా?**
**-నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రగతినగర్, మిథిలా నగర్, ఆదిత్యహిల్స్ ప్రాంతంలో జనావాసాల మధ్య భారీ షెడ్డు నిర్మాణం చేపడుతున్నారన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. సుమారు 400 నుంచి 500 గజాల విస్తీర్ణంలో నిర్మాణం జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సంబంధిత మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ విభాగం నుంచి భవన నిర్మాణ అనుమతి తీసుకున్నారా? ప్రతిపాదిత నిర్మాణానికి అనుగుణంగా భూ వినియోగం ఉందా? ఫైర్ సేఫ్టీ, పార్కింగ్, సెట్‌బ్యాక్‌లు, నిర్మాణ భద్రత వంటి నిబంధనలు పాటిస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**అనుమతి లేకుండా నిర్మాణం సాధ్యమేనా?**

తెలంగాణలో ప్రస్తుత భవన అనుమతి విధానాల ప్రకారం నాన్-రెసిడెన్షియల్ భవనాలకు, అవి చిన్నవైనా పెద్దవైనా, సంబంధిత అనుమతి ప్రక్రియ అవసరం. (TG-bPASS/ప్రస్తుత BuildNow) విధానంలో అన్ని నాన్-రెసిడెన్షియల్ నిర్మాణాలు సింగిల్ విండో ప్రక్రియ పరిధిలోకి వస్తాయి. నిర్మాణం ప్రారంభించే ముందే సంబంధిత అనుమతి పొందాలని ప్రభుత్వ మార్గదర్శకాలు స్పష్టం చేస్తున్నాయి. అందువల్ల 'షెడ్డు మాత్రమే.. భవనం కాదు' అనే కారణంతో అనుమతి అవసరం లేదని భావించడం నిబంధనలకు అనుగుణం కాదు. షెడ్డు గోడలు, రూఫింగ్, స్తంభాలు, వినియోగం, ఎత్తు, విస్తీర్ణం, భవనం ఉపయోగించే విధానం తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అనుమతులు అవసరమవుతాయి.

**షెడ్డు నిర్మాణానికి సాధారణంగా పరిశీలించాల్సిన అనుమతులు**

-సంబంధిత స్థానిక సంస్థ నుంచి బిల్డింగ్ ప్లాన్ పర్మిషన్ తీసుకోవాలి.
-మాస్టర్‌ప్లాన్ ప్రకారం ల్యాండ్ యూస్ /జోనింగ్ అనుకూలత ఉండాలి ఉండాలి.
-అవసరమైతే చేంజ్ ఆఫ్ ల్యాండ్ యూస్(CLU) ఉండాలి
-పారిశ్రామిక కార్యకలాపాలైతే ఫ్యాక్టరీ ప్లాన్ అప్రూవల్ తీసుకోవాలి
-కార్యకలాపాన్ని బట్టి (TSPCB) కాన్సెంట్ ఫర్ ఎస్టాబ్లిష్మెంట్/ ఆపరేషన్ చేపట్టాలి.
-వర్తించే సందర్భాల్లో ఫైర్ ప్రొవిజినల్ ఎన్‌ఓసి/ఫైర్ ఆక్యుపెన్సి సర్టిఫికెట్ పొందాలి.
-అవసరమైన పార్కింగ్, సెట్ బాక్స్, యాక్సెస్ రోడ్, స్ట్రక్చరల్ సేఫ్టీ నిబంధనల పాటింపు అవసరం.
-నిర్మాణం పూర్తయిన తర్వాత వర్తించే సందర్భాల్లో ఆక్యుపెన్సి సర్టిఫికెట్ కచ్చితంగా అవసరం.
-కార్యకలాపాన్ని బట్టి ట్రేడ్ లైసెన్స్, ఎలక్ట్రికల్, బాయిలర్ ఇతర శాఖల అనుమతులు తప్పనిసరిగా పొందాలి.

**400--500 గజాల స్థలమైతే ఏ నిబంధనలు?**

400--500 గజాలు అంటే సుమారు 334--418 చదరపు మీటర్ల స్థలం. అయితే కేవలం ప్లాట్ విస్తీర్ణం ఆధారంగా అనుమతి నిర్ణయించబడదు. నిర్మాణం నివాస, వాణిజ్య, గోదాం, పారిశ్రామిక లేదా ఇతర వినియోగం ఏదన్నది కీలకం. ప్రస్తుత ప్రభుత్వ వ్యవస్థలో 500 చదరపు మీటర్ల వరకు, 10 మీటర్ల ఎత్తు వరకు ఉన్న వ్యక్తిగత నివాస భవనాలకు ప్రత్యేక స్వీయ ధృవీకరణ/ఇన్‌స్టంట్ అప్రూవల్ విధానం ఉంది. అయితే ఈ మినహాయింపు నాన్-రెసిడెన్షి యల్ షెడ్లకు వర్తించదు. అన్ని నాన్-రెసిడెన్షియల్ నిర్మాణాలు సింగిల్ విండో అనుమతి ప్రక్రియలోకి వస్తాయి. అంటే ఈ ప్రాంతంలో నిర్మిస్తున్నది గోదాం, వర్క్‌షాప్, పారిశ్రామిక కార్యకలాపాల కేంద్రం లేదా ఇతర వాణిజ్య వినియోగానికి సంబంధించిన షెడ్డు అయితే, ఆ వినియోగానికి తగిన భవన అనుమతి తప్పనిసరిగా పరిశీలించాల్సి ఉంటుంది.




**ముందుగా భూ వినియోగం పరిశీలించాలి**

భవనం నిర్మించే ముందు ఆ స్థలం మాస్టర్‌ప్లాన్‌లో ఏ జోన్‌లో ఉందో నిర్ధారించుకోవడం అత్యంత కీలకం. పారిశ్రామిక భవనం కోసం (HMDA) మార్గదర్శకాలు కూడా దరఖాస్తుకు ముందు ప్రతిపాదిత భూమి మాస్టర్‌ప్లాన్‌లో ఇండస్ట్రియల్ యూజ్‌కు అనుకూలంగా ఉందో లేదో పరిశీలించా లని చెబుతున్నాయి. అవసరమైతే ల్యాండ్ యూజ్ మార్పు అనుమతి కూడా పొందాలి. హైదరాబాద్ మాస్టర్‌ప్లాన్ జోనింగ్ నిబంధనల్లో రెసిడెన్షియల్ యూజ్ జోన్‌లో అన్ని రకాల పారిశ్రామిక కార్యకలాపాలు లేదా గోదాములను స్వేచ్ఛగా నిర్వహించేందుకు అనుమతి లేదని, కొన్ని పరిమిత వినియోగాలు మాత్రమే అనుమతించబడతాయని పేర్కొంది. ముఖ్యంగా ప్రమాదకర పరిశ్రమలు, ప్రమాదకర నిల్వలు లేదా గోదాములకు నిబంధనలు కఠినంగా ఉంటాయి. అందువల్ల ఆదిత్య హిల్స్‌లో నిర్మిస్తున్న షెడ్డు ఏ ప్రయోజనం కోసం ఉపయోగించబోతున్నారు? ఆ స్థలం మాస్టర్‌ప్లాన్‌లో ఏ జోన్‌లో ఉంది? అనే అంశాలను అధికారులు బహిరంగంగా స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

**ఫైర్ సేఫ్టీకి ఏం చేయాలి?**

భారీ షెడ్డు నిర్మాణంలో కేవలం ఒకటి రెండు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు ఏర్పాటు చేయడం మాత్రమే ఫైర్ సేఫ్టీ అనుమతిగా పరిగణించలేం. భవనం ఎత్తు, వినియోగం, విస్తీర్ణం, ప్రమాద స్థాయి వంటి అంశాల ఆధారంగా ఫైర్ శాఖ నుంచి అవసరమైన ప్రొవిజనల్ ఫైర్ ఎన్ ఓసీ (NOC), తదుపరి ఫైర్ ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వంటి అనుమతులు అవసరమయ్యే అవకాశం ఉంటుంది. (BuildNow) మార్గదర్శకాల ప్రకారం నిర్దిష్ట ఎత్తు/భవన వినియోగాలకు ఫైర్ శాఖ పరిశీలన ఉంటుంది. పారిశ్రామిక కార్యకలాపాలు ఉంటే పరిస్థితి మరింత కీలకం. పరిశ్రమ స్థాపనకు సంబంధించి భవన ప్లాన్ అనుమతి, ఫ్యాక్టరీ ప్లాన్ ఆమోదం, అవసరమైతే కాలుష్య నియంత్రణ మండలి నుంచి (Consent for Establishment/Operation), ఫైర్ అనుమతులు, ల్యాండ్ యూజ్ అనుమతి తదితరాలు కార్యకలాపాన్ని బట్టి అవసరం కావచ్చు.

**రోడ్డు, సెట్‌బ్యాక్, పార్కింగ్ కూడా కీలకమే**

పారిశ్రామిక భవనాల కోసం హెచ్ఎండీఏ (HMDA) ప్రచురించిన మార్గదర్శకాల్లో సైట్ ప్లాన్, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్, అంతర్గత రాకపోకలు, భవన ప్లాన్, ఎలివేషన్, యుటిలిటీస్ వంటి అంశాలను చూపించాల్సి ఉంటుందని పేర్కొంది. కొన్ని పారిశ్రామిక భవనాలకు కనీస అప్రోచ్ రోడ్డు వెడల్పు కూడా నిబంధనల్లో నిర్దేశించబడింది. అందువల్ల రోడ్డుకు ఆనుకుని ఉన్న స్థలంలో భారీ షెడ్డు నిర్మించామంటే సరిపోదు. అత్యవసర పరిస్థితుల్లో ఫైర్ వాహనాలు వెళ్లేందుకు వీలుందా? పార్కింగ్‌కు స్థలం కేటాయించారా? చుట్టూ అవసరమైన ఓపెన్ స్పేస్ ఉందా? నిర్మాణానికి తగిన సెట్‌బ్యాక్ వదిలారా? వంటి అంశాలను అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది.

**అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలి**

ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని సంబంధిత టౌన్‌ప్లానింగ్, ఇంజినీరింగ్, ఫైర్ తదితర విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సాంక్షన్డ్ ప్లాన్ ఉందా? భవన అనుమతి సంఖ్య ఏమిటి? ఆమోదించిన వినియోగం ఏమిటి? నిర్మాణం ఆమోదిత ప్లాన్‌కు అనుగుణంగా ఉందా? అనే విషయాలను నిర్ధారించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అనుమతి లేకుండా లేదా ఆమోదిత ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణం చేపట్టినట్లయితే అనధికార నిర్మాణంపై తొలగింపు/ డెమాలిషన్, పెనాల్టీలు, అవసరమైన సందర్భాల్లో క్రిమినల్ చర్యలు వంటి చర్యలకు అవకాశం ఉంది. అనుమతి లేకుండా నిర్మాణం ప్రారంభించకూడదని (Build Now), (FAQ) స్పష్టంగా పేర్కొంటోంది.

**జనావాసాల మధ్య భారీ షెడ్డు.. స్థానికుల్లో ఆందోళన**

షెడ్డు చుట్టూ ఇప్పటికే నివాస భవనాలు ఉండటంతో భవిష్యత్తులో ఇందులో ఎలాంటి కార్యకలాపాలు జరుగుతాయనే అంశంపై స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. భారీ యంత్రాలు, నిల్వ సామగ్రి, విద్యుత్ వినియోగం, అగ్ని ప్రమాదం లేదా ఇతర పారిశ్రామిక కార్యకలాపాలు ఉంటే వాటి ప్రభావం జనావాసాలపై పడకుండా ముందస్తు భద్రతా చర్యలు ఉండాలని వారు కోరుతున్నారు. స్థానికులు ప్రశ్నించిన సమయంలో నిర్మాణదారులు అనుమతులు ఉన్నాయని చెబుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ, ఆ అనుమతుల అసలు పత్రాలు, సాంక్షన్డ్ ప్లాన్, ల్యాండ్ యూజ్ వివరాలు, ఫైర్ అనుమతులు ఏమిటన్నది అధికారికంగా వెలుగులోకి రావాల్సి ఉంది. కేవలం మౌఖికంగా అనుమతులు ఉన్నాయని చెప్పడం కాకుండా సంబంధిత పత్రాలను అధికారులు పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

**'అనుమతి ఉందా..లేక అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా?'**

నగరంలో అనధికార నిర్మాణాలపై అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్న నేపథ్యంలో, జనావాసాల మధ్య భారీ షెడ్డు నిర్మాణంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించాల్సిన అవసరం ఉంది. అనుమతి ఉంటే దాని వివరాలను వెల్లడించాలి.. అనుమతి లేకుండా నిర్మాణం జరుగుతుంటే వెంటనే పనులను నిలిపివేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ స్థలం, భూ వినియోగం, భవన ప్లాన్, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్, ఫైర్ సేఫ్టీ, నిర్మాణ నాణ్యత తదితర అంశాలపై సమగ్ర తనిఖీ నిర్వహించాలని వారు కోరుతున్నారు.

# దేశ సుభిక్షత కోసం వేదాశీర్వచనం

**-ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా బాసర వేద భారతి పీఠంలో ప్రత్యేక హోమాలు నాలుగో రోజు కార్యక్రమంలో మహారాష్ట్ర యువ నాయకులు సర్జేరావ్ దాగే పాటిల్ పాల్గొన్నారు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)





బాసర, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 17వ తేదీ నుంచి నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని శ్రీ వేద భారతి పీఠంలో ప్రత్యేక వైదిక కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నేడు నాలుగో రోజు కార్యక్రమాలు జరిగాయి. వేద భారతి పీఠ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ వేద విద్యానంద స్వామీజీ ఆధ్వర్యంలో ప్రధాని జన్మదినం సందర్భంగా ఈ హోమాలు ప్రారంభమయ్యాయి. గత నాలుగు రోజులుగా వేద పండితులచే స్వస్తి వాచనం, ఆయుష్య హోమం, ధన్వంతరి హోమం, రాజ్యాధికార హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుస్సు సిద్ధించాలని, ఆయన నాయకత్వంలో దేశం సుభిక్షంగా, సస్యశ్యామలంగా, సురక్షితంగా విలసిల్లాలని సంకల్పంతో ఈ హోమాలు నిర్వహిస్తున్నారు. వేద మంత్రోచ్చారణతో దేశ క్షేమం, ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక వేదాశీర్వచనం అందించారు. ఈ పుణ్య కార్యక్రమంలో మహారాష్ట్ర యువ నాయకులు సర్జేరావ్ దాగే పాటిల్, ఆయన అనుచరగణం, వేద పాఠశాల విద్యార్థులు, వైదిక గురువులు, పీఠ నిర్వాహకులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ.. వేదమే భారతీయ సంస్కృతికి మూలాధారమని అన్నారు. ప్రధాని మోదీ జన్మదినం కేవలం ఒక వ్యక్తి జన్మదినం మాత్రమే కాదని, దేశ సేవకే అంకితమైన మహోన్నత నాయకుని జన్మదినాన్ని వేద మంత్రాలతో జరుపుకోవడం మన సనాతన సంప్రదాయమని పేర్కొన్నారు. వేద మంత్రాలతో చేసే హోమాల వల్ల వ్యక్తిగత శ్రేయస్సు మాత్రమే కాకుండా లోక కల్యాణం, ప్రకృతి సమతుల్యత, దేశ సుభిక్షత సిద్ధిస్తాయని వివరించారు. నిత్యం వేద పఠనం వల్ల మానసిక ప్రశాంతత, సానుకూల దృక్పథం అలవడుతుందని,నేటి యువత వేద విద్యను అభ్యసించి సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కీర్తిశేషులు పసల జేసీతమ్మ దశదినకర్మలో పాల్గొన్న ప్రముఖులు నాయకులు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబరు 20.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నరసయ్యగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ పసల జ్యోతి విజయానంద్ తల్లి కీర్తిశేషులు పసల జేసీతమ్మ దశదినకర్మ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు,



గ్రామ పెద్దలు, మండల నాయకులు హాజరై జెసీతమ్మ చిత్రపటానికి నివాళు లర్పించారు. మండల నాయకులు సహదేవ్, జక్క జంగారెడ్డి, కాసుల వెంకన్న, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇన్నయ్య, విన్సెంట్, జాన్డు స్వామి తదితర నాయకులు, అభిమానులు కార్యక్రమ ంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానాలకు జననేత దండు సారయ్య ఆర్థికసహాయం



**-పలువార్డుల్లో అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య**

తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(సెప్టెంబర్20):

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇల్లందు పట్టణంలోని పలువార్డుల్లో ఆదివారం నిర్వహించిన నవరాత్రి వేడుకలు, అన్నదాన కార్యక్రమాల్లో 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి 24 క్రాప్స్ యూనియన్ ఆధ్వర్యంలో 16వ వార్డులో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో దండు సారయ్య పాల్గొని విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి దాతగా వ్యవహరించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. అదేవిధంగా ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 5, 12, 13, 15, 16, 18, 21, 22వ వార్డుల్లో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు సేవలందిస్తూ అన్నదాన కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తున్న దండు సారయ్యను పలువురు అభినందించారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డాన్స్ మాస్టర్స్ అండ్ డాన్సర్స్ కడారి వెంకటేష్, శ్రీకాంత్, శేఖర్, సాయి, కళ్యాణ్, కార్తీక్, దీపక్, రవితేజ, జననేత దండు సారయ్య అనుచరులు తదితరులు పాల్గొన్నారు.





# ఏడు అంతస్తులు.. ఆ పైన పెంట్‌హౌస్!

**-వివాదాస్పద భూమిలో అనుమతుల్లేని నిర్మాణం?**
**అయ్యప్ప సొసైటీ ప్లాట్ నంబర్ 348లో**
**-ఆకాశాన్నంటుతున్న భవనం.. పట్టణ ప్రణాళిక విభాగం పర్యవేక్షణపై ప్రశ్నలు**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబరు 20,(తెలంగాణ పత్రిక)

న్యాయ వివాదాలకు కేంద్రంగా ఉన్న అయ్యప్ప సొసైటీలో నిర్మాణ అనుమతులు లేకుండానే భారీ బహుళ అంతస్తుల భవనం నిర్మాణంలో ఉందన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గం, జీహెచ్ఎంసీ మాదాపూర్ సర్కిల్--50 పరిధిలోని అయ్యప్ప సొసైటీ, రోడ్డు నంబర్--18, ప్లాట్ నంబర్--348లో నిర్మాణంలో ఉన్న భవనం ఇప్పుడు పట్టణ ప్రణాళిక విభాగం పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**ఏడు అంతస్తులు.. ఆ పైన పెంట్‌హౌస్!**

తెల్లని రంగుతో మెరిసిపోతూ పైకి ఎదుగుతున్న ఈ నిర్మాణం చూస్తే.. "భవనమా.. ఆకాశమా?" అన్నట్లుగా కనిపిస్తోంది. ఇంత భారీ నిర్మాణం జరుగుతున్నా సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఏం చర్యలు తీసుకున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

**వివాదాస్పద భూమిలో నిర్మాణాలపై న్యాయపరమైన చిక్కులు**

అయ్యప్ప సొసైటీ భూములకు సంబంధించి గతంలోనే న్యాయపరమైన వివాదాలు కొనసాగాయి. న్యాయస్థానాల రికార్డుల్లో గురుకుల్ ఘట్‌కేసర్ ట్రస్ట్ భూముల బదలాయింపులు, అయ్యప్ప సొసైటీకి సంబంధించిన భూములపై వివిధ దశల్లో వివాదాలు నమోదయ్యాయి. 2003లో అప్పటి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ట్రస్ట్ భూముల బదలాయింపుల చట్టబద్ధతపై కీలక వ్యాఖ్యలు చేసింది. తదుపరి కేసుల్లోనూ అయ్యప్ప సొసైటీ భూములపై న్యాయపరమైన వివాదాలు ప్రస్తావనకు వచ్చాయి. 2024లో తెలంగాణ హైకోర్టు ముందు దాఖలైన కేసులో అయ్యప్ప సొసైటీ ప్రాంతంలోని ఒక నిర్మాణంపై అనుమతులు లేవన్న ఆరోపణలు, గత న్యాయ తీర్పులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతోందన్న





వాదనలు నమోదయ్యాయి. అలాంటి న్యాయపరమైన నేపథ్యం ఉన్న ప్రాంతంలో ప్లాట్ నంబర్ 348లో నిర్మాణానికి అసలు అనుమతి ఉందా? ఉంటే ఎన్ని అంతస్తులకు అనుమతి ఇచ్చారు? ప్రస్తుతం నిర్మిస్తున్న ఏడు అంతస్తులు, పెంట్‌హౌస్‌కు ఆమోదం ఉందా? అన్న ప్రశ్నలకు జీహెచ్ఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**అనుమతులు లేకుంటే ఇంత ఎత్తుకు ఎలా?**

నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవన్న ఆరోపణలు నిజమైతే.. నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి అధికారులు ఎందుకు అడ్డుకోలేదన్నది ప్రధాన ప్రశ్న. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి ఏడో అంతస్తు వరకు నిర్మాణం సాగుతున్నా అధికారులు గుర్తించలేదా?. గుర్తిస్తే నోటీసులు ఎందుకు ఇవ్వలేదు?. నోటీసులు ఇచ్చి ఉంటే నిర్మాణం ఎలా కొనసాగింది?. అనుమతులు ఉంటే వాటి వివరాలను ప్రజలకు ఎందుకు వెల్లడించకూడదు?. ఇలాంటి ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఇదే సమయంలో 2025లో అయ్యప్ప సొసైటీలో బహుళ అంతస్తుల నిర్మాణంపై చర్యలు తీసుకున్న సందర్భంగా హైడ్రా అధికారి అక్కడి అనేక నిర్మాణాల చట్టబద్ధతపై వ్యాఖ్యలు చేసినట్లు వార్తా నివేదికలు వెల్లడించాయి.

**అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యమా?**

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నప్పుడు.. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది.

ప్లాట్ నంబర్ 348కు జారీ చేసిన నిర్మాణ అనుమతి ఏది?. ఆమోదిత భవన ప్రణాళికలో ఎన్ని అంతస్తులు ఉన్నాయి?. ప్రస్తుతం నిర్మిస్తున్న అంతస్తులు అదే ప్రణాళికకు అనుగుణంగా ఉన్నాయా?. పెంట్‌హౌస్‌కు అనుమతి ఉందా?. నిర్మాణంపై ఎప్పుడైనా నోటీసులు జారీ చేశారా?. ఈ ప్రశ్నలకు సమాధానాలు వెలువడితేనే అసలు వాస్తవం బయటపడే అవకాశం ఉంది.న్యాయ వివాదాల నేపథ్యం ఉన్న భూమిలో.. అనుమతులపై స్పష్టత లేకుండానే ఏడు అంతస్తులు దాటి పెంట్‌హౌస్ వరకు నిర్మాణం సాగుతుంటే..ఇది కేవలం ఒక భవన నిర్మాణం సమస్యేనా?. లేక పట్టణ ప్రణాళిక వ్యవస్థ పర్యవేక్షణకు అద్దం పడుతున్న పరిణామమా?. ఇప్పుడు అందరి దృష్టి జీహెచ్ఎంసీ మాదాపూర్ సర్కిల్--50 పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల సమాధానంపైనే ..

# అంబేద్కర్ ను నేటి యువత ఆదర్శనంగా తీసుకోవాలి

జగిత్యాల, సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):

ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమానికి మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా యూత్ మాజీ అధ్యక్షుడు నర్ర రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్‌ను స్మరించుకుంటూ ప్రతి ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ నిర్వాహకులైన నల్ల శ్యామ్ ను అభినందించారు. భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ అంబేద్కర్ కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని తెలిపారు. రాజ్యాంగ



హక్కులను తెలుసుకొని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడి వాటిని సాధించుకోవాలని సూచించారు. నేటి యువత విలువలు ఆశయాలకు దూరమై యువత చెడు మార్గాల వైపు వెళ్లడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నేటి యువత అంబేద్కర్ మహనీయుల జీవితాలు వారి ఆశయాలను ఆదర్శనంగా తెలుసుకోవాలని సూచించారు. కుల మత రాజకీయాలకు అతీతంగా కొనసాగుతున్న అంబేద్కర్ స్మరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిత్తారి ప్రభాకర్ అనంతల కాంతరావు మిన్నేని రవీందర్ రావు ప్రవీణ్ కుమార్ గిద్దె శంకరయ్య బొల్లం ప్రభాకర్ వేల్పుల ప్రవీణ్ సుంకరిపల్లి అశోక్ సుంకే మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సార్వజనిక్ గణేష్ వద్ద ఎస్పీ పూజలు



ముధోల్:20సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని రామ మందిర్ లో ప్రతి ష్టించిన సార్వజనిక్ గణేష్ వద్ద జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదివారం పూజలను చేసి హారతి కా ర్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శోభయాత్ర ప్రశాంతమైన వాతావ రణంలో జరుపుకునేల చూడాలన్నారు. గణేష్ నిమజ్జన ఉత్స వాలు భక్తిశ్రద్ధలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులచే గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రధాన కుడళ్ళ వద్ద సీసీ కెమేరాల పర్యవేక్షణలో ఉంటుందన్నారు. కుల మతాల భేదాలు లేకుండా కలిసి మెలిసి స్నేహపూర్వకంగా శోభాయాత్రను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏ ఎస్పీ సాయి కిరణ్,నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ముధోల్ సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బిట్ల పెర్సిస్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# జోనల్ స్థాయి తైక్వాండో పోటీలకు నిర్మల్ విద్యార్థుల ఎంపిక



నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

నిర్మల్: 70వ ఖ-14, ఖ-17 బాలబాలికల జిల్లా స్థాయి తైక్వాండో ఎంపిక పోటీలు నిర్మల్‌లోని భూషణ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో ఘనంగా నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలు డి. భోజన్న మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాథోడ్ లక్ష్మణ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో నిర్మల్ జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ వయస్సు మరియు బరువు విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. పేటఅధ్యక్షులు.అంబాజీ, అధ్యక్షులు సత్తయ్య, శ్రీనివాస్, భూమన్న, సీనియర్ భోజన్న, గణేష్ తదితరులు ఎంపికైన విద్యార్థులను అభినందించి, జోనల్ స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇందులో న్యాయ నిర్ణతలుగా అమ్ముల భూషణ్, చిరంజీవి, వంశీ కృష్ణ, శ్రీనివాస్ వ్యవహారించారు.

# ఎల్లాపూర్ గ్రామంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



పాపన్నపేట, సెప్టెంబర్ 20:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి దాతగా బుచ్చమొల్ల సిద్దయ్య కుటుంబ సభ్యులు వ్యవహరించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు నిర్వాహకులు మాట్లాడుతూ మహా భజన కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహిస్తామని తెలిపారు. ఈ భజన కార్యక్రమానికి వివిధ గ్రామాలకు చెందిన భజన భక్తులు వస్తారని తెలిపారు.

# వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను కాపాడుదాం

**–చెన్నూరులో ఉచితంగా ఇంకుడు గుంతలు**





పాలకుర్తి సెప్టెంబర్ 20(తెలంగాణ పత్రిక):

చెన్నూరు గ్రామంలోని 5వ వార్డులో భూగర్భ జలాల పరిరక్షణ కోసం వార్డు సభ్యులు దొంతమల్ల గణేష్ స్వచ్ఛందంగా తన సొంత జెసిబి ద్వారా ఇంకుడు గుంతల నిర్మాణ పనులను చేపడుతున్నారు.వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకించి, భూగర్భ జలాలను పెంపొంది ంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అదేవిధంగా 5వ వార్డులోని ప్రజలకు ఉచితంగా ఇంకుడు గుంతలు తీయబడతాయని వార్డు సభ్యులు దొంతమల్ల గణేష్ తెలిపారు. ఆసక్తి ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఫోన్ నెంబర్ 95028 24226 వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను కాపాడుదాం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కుట్టు మిషన్ల కోసం ఈ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి ,సెప్టెంబర్ 20 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని మహిళలు కుట్టుమిషన్ పొందుటకు ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో మాధురిమ అన్నారు. ప్రభుత్వం ఈనెల 15 వరకు చివరి తేదీ నిర్ణయించగా మరోసారి ప్రభుత్వం 30 వరకు దరఖాస్తు తేదీని పెంచిందని ఈ అవకాశాన్ని మహిళలు సద్ది న్యాయం చేసుకోవాలని ఆమె కోరారు.

## దోమకొండలో ఉచిత రంగుల పంపిణీ కొనసాగుతోంది



కామారెడ్డి ,సెప్టెంబర్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ని 9వ వార్డులో దోమకొండ గడి కోట ట్రస్ట్ రగ్గుల పంపిణీ ఆదివారం చేశారు. సర్పంచి ఐరేని నర్సయ్య ఉపసర్పంచి బొమ్మెర శ్రీనివాస్ వార్డు సభ్యులు నాగారపు కమల ఎల్లయ్య , వీరితోపాటు వార్డులో ఉన్న సభ్యులు నగరపు వెంకటి విట్టల్ పాండరి మరియు మహిళలు పాల్గొన్నారు.

# ప్రజావాణి రద్దు

**–ఎస్సీ, ఎస్టీ కమిషన్ సమీక్ష సమావేశం నేపథ్యంలో నిర్ణయం.**
**–రేపు ప్రజావాణికి ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావొద్దు. కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 20

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు ఐదుగురు సభ్యుల బృందం ఈ నెల 21న జిల్లాలో పర్యటించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీలు, భూ సమస్యలు, ఆర్ఓఆర్ అమలు తదితర అంశాలపై జిల్లా అధికార యంత్రాంగంతో సమీక్ష సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో, ప్రతి సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రేపు (సోమవారం) రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. కమిషన్ సమీక్ష సమావేశానికి జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి, రేపు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు.

# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 20.




విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వేములకొండ గ్రామానికి చెందిన ఏనుగుల ఐలయ్య (41) వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్లారు. వ్యవసాయ బావి వద్ద ఉన్న మోటార్‌కు విద్యుత్ సరఫరా కాకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లినట్లు సమాచారం. అక్కడ ఏబీ స్విచ్‌ను ఆన్ చేస్తుండగా ప్రమాదవ శాత్తు విద్యుదాఘాతానికి గురయ్యారు. ఈ ఘటనలో తీవ్ర విద్యుత్ షాక్ తగలడంతో ఐలయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకున్నారు. ఈ ఘటనతో మృతుడి కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతుడి కుమారుడు ఏనుగుల శివ ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వలిగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు దర్యాప్తు అనంతరం వెల్లడించనున్నారు.

# మనసు ప్రశాంతంగా ఉంచుదాం

**–ఉపాధ్యాయులు లక్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 20



ఇంట్లో పనికిరాని వస్తువులు పేరుకుపోతే ఎప్పటికప్పుడు తీసి పారేస్తాం. ఫోనులో చోటు లేదంటే అవసరంలేని చిత్రాలూ, సందేశాలూ తొలగిస్తాం. కానీ మనసు విషయంలో మాత్రం జాగ్రత్త చాలా మందికి ఉండదు. ఎప్పుడో ఎవరో అన్న మాట జరిగిన అవమానం ఎదురైన అపజయం తీరనికోరిక తెగిపోయిన బంధం అన్నింటినీ పదిలం గా దాచుకుంటారు. మంచి జ్ఞాపకాలకు చోటిచ్చినట్టే చెడు అనుభవాలకూ చోటిస్తూ పోతారు చివరికి మనసు నిండిపోతుంది కొత్త ఆనందం మది తలుపు తట్టినా లోపలికి రావడానికి చోటుండదు.నిజానికి ఖాళీకి కూడా గొప్ప విలువ ఉంది. కుండను తయారుచేసేది మట్టితోనే కానీ దాన్ని ఉపయో గపడేలా చేసింది ఇంటిని నిర్మించేది ఇటుకలు, రాళ్లే అయినా మనం నివసించేది వాటి మధ్యనున్న ఖాళీలోనే వేణువులోని రంధ్రాలే లేకపోతే మధురమైన నాదం పలకదు. మనసూ అంతే. దాన్ని ఎప్పటికప్పుడు నింపుకోవడమే కాదు, అవసరం లేని వాటిని వదిలించు కోవడమూ మనసుకు తెలియాలి అనుభవం ముగిసి పోవచ్చుకానీ అది మనసు లో ముద్రగా మిగిలిపో తుంది ఆ ముద్రలే సంస్కారాలుగా బలపడతాయి అను భవించిన విషయం జారిపోకుండా చిత్తంలో నిలిచి పోవడమే స్మృతి అన్నది దాని భావం. జ్ఞాపకం వర మే. కానీ ప్రతి జ్ఞాపకాన్నీ జీవితాంతం మోసుకెళ్లడం మాత్రం వరం కాదు కుండలో కనిపించే ఖాళీ ఆకాశానికి వేరైనది కాదు. కుండ ఏర్పడినప్పుడే ఆకాశం పుట్టలేదు. కుండ పగిలినప్పుడు ఆకాశం నశించదు. మధ్యలో ఏర్పడింది కుండ అనే హద్దు మాత్రమే మనిషి అంతరంగమూ అంతే. కోపం, అసూయ, అహంకారం, మమకారం, పాత జ్ఞాపకాలతో మనమే దానికి గోడలు కడుతుంటాం వాటినే మన స్వభావమని భ్రమ పడుతుంటాం అందుకే చిత్తశుద్ధి అంటే ఏమీ గుర్తులేని మనిషిగా మారడం కాదు. జ్ఞాపకం ఉండాలి, అది బాధ పెట్టకూ డదు. అపజ యం గుర్తుండాలి, అది మరో అడుగు వేయకుండ అడ్డుపడకూడదు.జరిగినదాన్ని మరచిపోవడం కన్నా, దాన్ని ప్రతిరోజూ పదేపదే తవ్వకోకుండా ఉండగల గడమే గొప్ప సాధన నిండిన పాత్రలో కొత్తగా ఏదీ పోయలేం గతానుభూతులతో, జ్ఞాపకాలతో నిండిపో యిన మనసులో వర్తమానానికి చోటుండదు. అందు కే మనసును అప్పుడప్పుడూ ఖాళీ చేసుకోవాలి ఖాళీ చేసుకోవడ మంటే జీవితాన్ని ఖాళీచేసుకో వబడం కాదు కొత్త అనుభూతులకు మన మనసులో చోటు కల్పించడం మనసు నిండటం గొప్పే కానీ దేనితో నిండాలో తెలియకపోతేనే అసలు కష్టమంతా గుర్తుంచుకో మిత్రమా..

# పేదల కళ్లలో వెలుగులు నింపే సేవకు ముగింపు లేదు

**–ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..**
**–15,497 మందికి ఉచిత కంటి అద్దాలు**
**–876 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు**

తెలంగాణ పత్రిక -- సెప్టెంబర్ 20 (కల్వకుర్తి ప్రతినిధి):

గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి వైద్యానికి దూరం కాకూడదనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య సేవలకు విశేష స్పందన లభిస్తోంది. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాల్లో భాగంగా కడ్తాల్‌లో నిర్వహించిన 6వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది.కడ్తాల్‌లో ఆరు రోజుల పాటు నిర్వహించిన శిబిరానికి 5,500 మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. ఇందులో 3,591 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 2,422 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. కంటి శుక్లాలతో బాధపడుతున్న 154 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు.

**ఆరు మండలాల్లో విస్తరించిన సేవా కార్యక్రమం..**

ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ "సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" అని పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో ఆర్థిక పరిస్థితుల కారణంగా కంటి సమస్యలను నిర్లక్ష్యం చేసే పరిస్థితులు ఉండకూడదనే ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరాల కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు



తెలిపారు.వెల్దండలో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం ఆమనగల్, కల్వకుర్తి, మాడ్గుల, తలకొండపల్లి మీదుగా కడ్తాల్ వరకు ఆరు మండలాల్లో ఆరు మెగా కంటి వైద్య శిబిరాలుగా విస్తరించిందన్నారు.ఈ ఆరు శిబిరాల ద్వారా ఇప్పటివరకు 19,791 మందికి పైగా కంటి పరీక్షలు, 15,497 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు, 876 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు.ఆర్థిక స్థోమత వైద్యానికి అడ్డంకి కాకూడదని, పేదరికం కారణంగా ఎవరూ కంటి చూపును కోల్పోయే పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో ప్రజలకు అవసరమైన చోట వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

**(సేవకు విరామం లేదు)**

కడ్తాల్‌లో శిబిరం ముగిసినప్పటికీ పేదల కళ్లలో వెలుగులు నింపే సేవా కార్యక్రమాలకు మాత్రం ముగింపు లేదని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు."ప్రజల కోసం సాగించే ప్రయాణానికి విరామం లేదు. ఆరోగ్యం, విద్య, ఉపాధి వంటి రంగాల్లో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం" అని ఆయన తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శంకర నేత్రాలయ వైద్యులు, సిబ్బందికి, అలాగే శిబిరానికి సహకరించిన కడ్తాల్ మండలంలోని తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**"మా కళ్లకు చూపు మాత్రమే కాదు.. జీవితాల్లో వెలుగు"...**

ఉచిత కంటి ఆపరేషన్లు చేయించుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. కంటి చూపు సరిగా లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న సమయంలో, ఆపరేషన్ చేయించుకునేందుకు డబ్బులు లేక బాధపడుతున్నామని తెలిపారు.ఈ శిబిరం ద్వారా తమ కంటి సమస్యను గుర్తించి ఉచితంగా ఆపరేషన్ చేయడంతో ఇప్పుడు మళ్లీ స్పష్టంగా చూడగలుగుతున్నామని చెప్పారు."దేవుడు జన్మనిస్తే.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాకు పునర్జన్మనిచ్చినట్టుగా అనిపిస్తోంది. మా కళ్లకు చూపు మాత్రమే కాదు.. మా జీవితాల్లో మళ్లీ వెలుగులు తీసుకొచ్చారు" అంటూ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ వైద్యులు విష్ణు భరత్, సూపర్వైజర్ భానుప్రకాష్ రెడ్డి, సర్పంచ్ దాస్ నాయక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తల్లోజు రఘు, ఎగిరిశెట్టి లింగం, రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, చంద్రశేఖర్, జగన్, కొండల్ యాదవ్, రమేష్ యాదవ్, మల్లేష్, శ్రీపతి, శేఖర్, మల్లేష్ నాయక్, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం--బూర్గంపహాడ్ రహదారి టెండర్ ప్రక్రియ త్వరలో

**–రూ.44 కోట్లతో రహదారి పనులకు మంజూరు.. దసరా నాటికి టెండర్లు పూర్తి**
**–ములుగు నియోజకవర్గ అభివృద్ధిపై అసత్య ప్రచారం తగదు: గుమ్మడి సోమయ్య**

కమలాపురం, సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):

ములుగు నియోజకవర్గ అభివృద్ధిపై కొందరు అసత్య ప్రచారాలు చేయడం తగదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు ఆదివారం కమలాపురం గ్రామంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడారు.ఇటీవల కొందరు యూట్యూబ్ ఛానళ్ల ద్వారా వాస్తవాలను వక్రీకరిస్తూ అసత్య ప్రచారం చేయడం బాధాకరమన్నారు. ములుగు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో పలు అంతర్గత రహదారి పనులు చేపట్టి పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవతో ఏటూరునాగారం--బూర్గంపహాడ్ రహదారి పనులకు రూ.44 కోట్లు మంజూరైనట్లు గుమ్మడి సోమయ్య తెలిపారు. దసరా నాటికి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, అనంతరం రహదారి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం రహదారిపై ఏర్పడిన గుంతలను



తాత్కాలికంగా పూడ్చినప్పటికీ వర్షాల కారణంగా మళ్లీ గుంతలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ అంశాన్ని రాజకీయంగా చిత్రీకరించి ప్రజలను అయోమయానికి గురిచేయడం సరికాదన్నారు. రహదారి విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ప్రతిపక్ష పార్టీల నాయకులు తప్పుడు ప్రచారాలను మానుకోవాలని సూచించారు. మంత్రి సీతక్క ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి, ప్రజా పాలనలో రెండున్నరేళ్లలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని విమర్శలు చేస్తున్న నాయకులకు గుమ్మడి సోమయ్య సవాల్ విసిరారు. ఈ సమావేశంలో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిరుత సంచారం...భయాందోళనకు గురైన జనం

తానూర్:20సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండలంలోని బోరిగాం శివారులో బాలాజీ ఆలయ గుట్ట ప్రాంతంలో చిరుత సంచారం స్థానికులను భయాందోళనకు గురిచేస్తోంది. శనివారం రాత్రి అటుగా ద్విచక్రవాహనాలపై వెళ్తున్న వారికి రహదారి పక్కన చిరుత కనిపించింది. దీంతో వారు కేకలు వేయగా అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఆదివారం ఉదయం హంగిర్గ గ్రామానికి చెందిన పురోహితుడు లక్ష్మణ్ సైతం అదే ప్రాంతంలో చిరుతను చూసినట్లు తెలిపారు. వరుసగా చిరుత కనిపిస్తుండటంతో గుట్ట పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అటవీశాఖ అధికారులు ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిరుత సంచారాన్ని అరికట్టి, దానిని బంధించేందుకు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు అటవీశాఖ అధికారులను కోరుతున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# హిందూ ధర్మ పరిరక్షణ సమితి గణనాథుని సన్నిధిలో మహా అన్నప్రసాద వితరణ

**– గణపతి నవరాత్రి మండపంలో ఆధ్యాత్మిక వైభవంగా ప్రత్యేక పూజలు**

**ఆత్మకూరు: సెప్టెంబర్ 20, (తెలంగాణ పత్రిక):**

మండల కేంద్రంలోని పాత బస్టాండ్ కపిల్ గోల్డ్ షాప్ దగ్గర ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రిమండపంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం సాయింత్రం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం గణేశునికి పురోహితులు వైద్య మనోజ్ మంత్రోచ్ఛారణుల మధ్య భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాగా భక్తులు గణనాథునికి పూజలు నిర్వహించిన అనంతరం నైవేద్యాలు సమర్పించి, దర్శించుకుని ప్రసాదాలను స్వీకరించారు. ఈ



సందర్భంగా సాయంత్రం గణపతి మండపం వద్ద హిందూ ధర్మ పరిరక్షణ సమితి , మార్త రంజిత్ మాధవి దంపతులు, కొంపల్లి మణికుమార్ మాధురి గాయత్రి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గణనాథుని ఆశీస్సులతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సమితి నిర్వాహకులు కొంపెల్లి రవీందర్, వెలిదె కపిల్, వద్దేపల్లి రాజు, కందగట్ల విజయ్, కొంపల్లి రాజమౌళి, కొంపల్లి కృష్ణమూర్తి, , కొంపల్లి సంజీవ్ కుమార్, వెలిదె జ్ఞానేశ్వర్, దాసరి శశాంక్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మీ కుటుంబాలకు భరోసా ఈడి శ్రీనివాసరెడ్డి

**తెలంగాణ /పత్రిక (ఓదెల సెప్టెంబర్ 20)**

కుటుంబానికి ఆర్థిక భద్రత కాపాడేది శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అని ఈ డి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఓదెల మండలంలోని మారుతి ఫంక్షన్ హాల్ లో ఆదివారం. రెండు నెలల క్రితం . మృతి పెనుకుల. కొమురయ్య చెందిన. కుటుంబ సభ్యులకు చెక్కు. పంపిణీ కార్యక్రమానికి .ముఖ్య అతిథులుగా. కంపెనీ ఈడి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు నాంసాని పల్లె గ్రామానికి చెందిన వ్యక్తి పెనుకుల కొమురయ్య శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్. కంపెనీ డెవలప్మెంట్ ఆఫీసర్ ఓజ్జా శ్రీనివాస్ ఆధ్వర్యంలో సేల్స్ ఆఫీసర్ బిక్కు నాయక్ దగ్గర పెనుకుల కొమురయ్యకు. నాలుగు. సంవత్సరాల క్రితం. సంవత్సరానికి 21 830 రూపాయల లైఫ్ ఇన్సూరెన్స్ బీమా పాలసీ తీసుకున్నారు నేపథ్యంలో గత 2నెలల క్రితం ప్రమాదవశాస్తూ మృతి చెందడంతో పెనుకుల కొమురయ్య భార్య నామిని భాగ్య మరియు కుమారుడికి 6 లక్షల 84 వేల విలువగల బీమా చెక్కును. కంపెనీ ఈడి శ్రీనివాస్ రెడ్డి. చేతుల మీదుగా అందించారు. మరియు 134 నెలల పాటు నెలకు 300 చొప్పున పెన్షన్ మొత్తం 4 లక్షల 2000 రూపాయల వచ్చే ప్రొసిడింగ్ కాపీ తో కలిపి మొత్తం 10 లక్షల 84 వేల చెక్కును లబ్ధిదారులకు అందించారు ఈ సందర్భంగా. ఈ డి శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ. కుటుంబ ఆర్థిక భద్రత. కాపాడేది కేవలం. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మాత్రమేనని. ప్రతి ఒక్కరు. ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు



.ఇన్సూరెన్స్ కట్టడం వల్ల ఎన్నో కుటుంబాలు. అవస్థలు పడకుండా .కుటుంబ పెద్ద మృతి చెందిన వారు లేని లోటు తీర్చేదే లైఫ్. ఇన్సూరెన్స్ అని ఇది ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు అన్ని కుటుంబాలు బాగుండాలని కోరుకుందాం – శ్రీరామ్ లైఫ్ లో పాలసీ చేసి కుటుంబానికి ధైర్యాన్నిద్దాం అని. శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ అంటే చనిపోయిన తర్వాత వచ్చే డబ్బులు కాదని, ప్రీమియం రూపంలో పొదుపు చేసుకుంటూ పోతే చివరగా మనకు ఉపయోగ పడుతుందని తెలిపారు. కుటుంబ యజమానికి ఏమైనా జరిగితే కుటుంబం రోడ్డున .పడకుండా అండగా నిలబడుతుందని తెలిపారు. ఇన్సూరెన్స్ బాండ్ అంటే ఒక పేపర్ కాదని, పాలసీదారుని ఆదాయ గని అని తెలిపారు. దేశంలో 4% మాత్రమే ఇన్సూరెన్స్ తీసుకున్నారని మిగిలిన 96% జనాభా కి అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని అన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో చాలా రకాల గ్యారెంటీడ్ ఎడిషన్ పాలసీలు ఉన్నాయని చెప్పారు. ఈ గ్యారెంటీ ఎడిషన్ ప్లాన్ లో



మేము చెప్పే ప్రతి మాట బాండ్ లో చూపించి మీకు ఇస్తామని .ప్రతి ఒక్కరూ శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ లో తన ఆర్థిక స్తోమతకు తగిన పాలసీలు ఎన్నుకొని. చెల్లించి భరోసాతో. జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్. సంస్థ. ఈడి .శ్రీనివాస్ రెడ్డి ఏజీఎం .రాకేష్. డి ఎం శివకుమార్ .కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ పిట్టల శివకుమార్ . డి వో లు ఎండి షబీర్. ఓజ్జా శ్రీనివాస్ . గుండేటి మధు యాదవ్. కర్రె కుమార్ స్వామి. సుమలత చిట్ల శ్రీనివాస్ సేల్స్ ఆఫీసర్స్ పని సుదర్శన్. రవీందర్ రెడ్డి బిక్కు నాయక్ చింతం వెంకటస్వామి చిన్నస్వామి పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ రత్నాకర్ రెడ్డి పూర్ణచందర్ మద్దెల నరసయ్య సూర్యనారాయణ తోపాటు ఎగ్జిక్యూటివ్ లు సల్వాల ప్రశాంత్ మహేందర్ సాయి హరీష్ మారుతి శేఖర్ శ్రీకాంత్ తో పాటు వివిధ గ్రామాల సేల్స్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# ఓబీసి జాతీయ సధస్సులో పాల్గొన్న జిల్లా బిసి నాయకులు

**కామారెడ్డి ,సెప్టెంబర్ 20, (తెలంగాణపత్రికజిల్లా ప్రతినిధి)**

దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి జనగణన లో కులగణన చేర్చాలని డిమాండ్ చేస్తూ బిసి కాలం చేర్చాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ లో టూరిజం ప్లాజా హోటల్ లో జరిగిన జాతీయ ఓబీసీ సధస్సుకు జిల్లా నుండి బిసి నాయకులు బయలుదేరి వెళ్లారు.అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల కోసం 10 శాతం కేటాయించిన ప్రభుత్వం 60 శాతం వున్న బిసిలకు మొండిచేయి చూపిస్తున్న బిజెపి ప్రభుత్వానికి బిసి ల సత్తా చూపిస్తామని,ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మొండి



వైఖరి వీడకపోతే రాబోయే రోజుల్లో ఢిల్లీ కేంద్రంగా రామ్ లీల మైదానంలో లక్ష మందితో నిరసన చేపడతామని జాతీయ సధస్సులో తీర్మానం చేశారు.. ఈ కార్యక్రమం లో బిసి విద్యార్థి సంఘం జిల్లా

అధ్యక్షులు నీల నాగరాజు, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు సాప శివరాములు,ప్రధాన కార్యదర్శి కుంబాల లక్ష్మణ్ యాదవ్,మహిళా అధ్యక్షురాలు బాజ లలిత, విద్యార్థి సంఘం ప్రధానకార్యదర్శి ఎస్. దయాకర్,నాగమణి,లింగం గౌడ్,రమ్య,ప్రసన్న, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాధారు వి. హన్మంత్ రావ్,ఎంపీ సురేష్ శెట్కార్,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, జాతీయ అధ్యక్షులు బబన్ రావ్ తైవాడే,ఇతర రాష్ట్రాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథునికి ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రత్యేక కుంకుమ పూజలు

**కామారెడ్డి సెప్టెంబర్ 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి పట్టణంలోని తక్కడు బాట్ల విద్యానగర్ కాలనీలో 28 వ వార్షికోత్సవ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అర్చకులు శరత్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి 100 మంది మహిళలచే కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శరత్ శర్మ మాట్లాడారు ఫ్రెండ్స్ అసోసియేషన్ 28 వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం నుండి గణేష్ మండపం దగ్గర కుంకుమ పూజలు నిర్వహించడం జరిగిందని, ఈ పూజలో పాల్గొన్న



వారికి అష్ట ఆయురారోగ్యాలతో మీరు కోరుకున్న కోరికలు నెరవేరుతాయనీ అన్నారు, అనంతరం పాత అంజయ్య, గజవాడ రవి, నంగునూరు శేఖర్, శశిరేఖ, సునీత,మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలోని తక్కడు బాట్ల విద్యానగర్ కాలానిలో గత 28 సంవత్సరాలుగా ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులమందరం కలిసి వినాయక పండుగని పురస్కరించుకొని కుంకుమ పూజ రోజు పలహారం , మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం సాంస్కృత కార్యక్రమాలు రాత్రి అన్న ప్రసాదన్న వితరణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్ ,పాత సుదర్శన్, విగ్రహ దాత పాత అంజయ్య లక్ష్మీ దంపతులు, అన్నదాత నంగునూరి నీరజ శేఖర్ దంపతులు, మహిళలు భక్తిశ్రద్ధతో పాల్గొన్నారు.

# ఇల్లందులో కొలువుదీరిన గణనాథులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్



**తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(సెప్టెంబర్20):**

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 13, 14, 18, 21వార్డులలో కొలువుతీరిన గణనాథులను ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపక



సభ్యులు దిండిగాల రాజేందర్, 13వ వార్డు కౌన్సి లర్, జననేత దండు సారయ్యలతో కలిసి మండపా ల్లో వినాయకులకు ప్రత్యేకపూజలు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గణపతి మండపాల ఉత్సవకమిటీ సభ్యులు, స్థానిక వార్డుప్రజలు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, జనాకర్షక నేత దండు సారయ్యలకు శాలువాలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యురాలు హరిప్రియ నాయక్ మాట్లాడుతూ..గణనాధుని సేవలో ఈనవరాత్రులు విశిష్టసేవలు చేస్తున్న ఆయా వార్డుప్రజలం దరికీ వినాయక నవరాత్రి ఉత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కులమతాలకతీతంగా సామరస్యంతో, వార్డు ప్రజలందరి సహకారంతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీసభ్యులందరినీ అభినందించారు. అదేవిధంగా 9రోజుల పూజాకార్యక్రమాల అనంతరం నిర్వహించే నిమజ్జన ఏర్పాట్లలో కూడా తగుజాగ్రత్తల నడుమ నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ముగించుకోవాలని ఆకాంక్షించారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా



**తెలంగాణ పత్రిక**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం సెప్టెంబర్ 27న హైదరాబాద్‌లో జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. జాతీయ కోఆర్డినేటర్ వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ మహాసభలు జరగనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శంకరపట్నం మండల అధ్యక్షుడు ఎల్కపెల్లి సుదీర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. మహాసభలను విజయవంతం చేసేందుకు అంబేద్కర్‌వాదులు, సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో మండల గౌరవ అధ్యక్షుడు బొంగోని అభిలాష్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి వంతడుపుల సంపత్, జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల మహేందర్ మాట్లాడుతూ జాతీయ మహాసభలను విజయవంతం చేయడానికి మండలంనుండి పెద్ద ఎత్తున అంబేద్కర్ వాదులు తరలిరావాలని కోరారు. , కార్యక్రమంలో జిల్లా నాయకులు గరిగే ప్రభాకర్, నియోజకవర్గ ఇన్‌చార్జి దేవునూరి కిష్టయ్య, మండల నాయకుడు, కత్తెరమళ్ళ కిరణ్ కుమార్, గుంటి మచ్చయ్యతో పాటు పలువురు అంబేద్కర్‌వాదులు పాల్గొన్నారు.

# గణపయ్య.. వెళ్లి రావయ్య



**తానూర్:20సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**



మండలంలో మొగిలి ,హిప్నెల్లి,ఝరి(బి),ఉమ్రీ(కె), బోల్సా,పలు ప్రాంతాల్లో ఏడు రోజుల పాటు పూజలు అందుకున్న గణపయ్య ఆదివారం నిమజ్జనం శోభాయమానంగా సాగింది మండపాల వద్ద ప్రత్యేక పూజలు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్ల,డిజే లో నడుమ సాగిన శోభయాత్రలో యువకులు,యువతి, నృత్యాలు చేస్తూ సందడిగా గడిపారు. అనంతరం సమీపంలోని చెరువులో,వాగుల్లో ,ప్రతిమలను నిమజ్జనం చేశారు.అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలోని ఝరి(బి)లో సార్వజనిక్ గణేష్ మండలి వద్ద వినాయకుడి లడ్డును వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన నరోటిమారొతి పండిత్ పాటిల్ రు,,12,551కు దక్కించుకున్నారు.అలాగే గణపతి బప్పా పెన్నును 1,551రూ, సార్వజనిక్ గణేష్ మండలి అధ్యక్షులు దొంతుల రమేష్ దక్కించుకున్నారు.

# వేల్పుగొండలో హెరిటేజ్ వాక్

**–చారిత్రక కట్టడాలను సందర్శించిన పర్యటకులు**




**టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 20**

టేక్మాల్: మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో కాకతీయుల కాలం నాటి తుమ్మరేశ్వర స్వామి ఆలయం వద్ద ఆదివారం 'మెతుకుసీమ వైభవం' ఆధ్వర్యంలో బుర్ర సంతోష్ పర్యవేక్షణలో హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఆలయంలో వెలిసినటువంటి స్వయంభు లింగేశ్వరుని విగ్రహానికిఅర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తుమ్మరేశ్వర స్వామి ఆలయ చారిత్రాత్మకమైన ప్రాదన్యాన్ని పర్యాటక బృందానికి వివరించి ప్రాంతంలోని చారిత్రాత్మక పురావస్తు సాంస్కృతిక సంపదను భావితరాలకు పరిచయం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరుడి దాసు, ఉప సర్పంచ్ ఎంపీ సుధాకర్, సిటిజన్స్ ఫోరమ్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, పర్యాటక బృందం సభ్యులు, గ్రామ పెద్దలు లింగమయ్య, తుపాకీ ఆంజనేయులు, అబ్బనీ ప్రకాష్, మోహన గారి యాదగిరి, చకినాల రాజు, కళాలి సాకేత్ గౌడ్, మూడ వెంకటేశం, అంజయ్య, జట్టిగారి సాయిలు, మూడ అంజయ్య, బోయిని శ్రీకాంత్, దాసరి నాగరాజు, రాములు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# తాడికల్ సర్పంచ్ దుర్గపు సుజాతకి ఘన నివాళులు



తెలంగాణ పత్రిక కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 20:

మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, తాడికల్ గ్రామ సర్పంచ్ శ్రీమతి దుర్గపు సుజాత గారు అనారోగ్యంతో మృతి చెందడంతో, వారి భౌతికకాయానికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన మానకొండూర్ ఎమ్మెల్యే & టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారి వెంట టీపీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ గారు మరియు శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి తిరుపతి గారు పాల్గొని సుజాత గారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుజాత గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము. కన్నీటి వీడ్కోలు... ఘన నివాళులు...

# గణపయ్య మండపం వద్ద ముస్లిం యువకుని అన్న ప్రసాద వితరణ

-వెల్లి విరిసిన మతసామరస్యం

-7 సంవత్సరాలుగా అన్న ప్రసాద వితరణ చేస్తున్న చోటు



పాపన్నపేట, సెప్టెంబర్ 20:(తెలంగాణ పత్రిక)

మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. భక్తులు లంబోదరుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ వేడుకలను నిర్వహిస్తున్నారు. వాడవాడల్లో కొలువైన గణపయ్య మండపాల వద్ద భజనలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలతో భక్తులు పరవశించి పోతున్నారు. ఈ క్రమంలో మండల కేంద్రం పాపన్నపేటలోని అడ్డా ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఘనపయ్య మండపం వద్ద ఆదివారం మతసామరస్యం వెల్లి విరిసింది. గ్రామానికి చెందిన వార్డు సభ్యులు అహ్మద్ (చోటు) అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. గత 7 సంవత్సరాలుగా ప్రతి ఏట గణపయ్య మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుండడంతో మతసామరస్యానికి ప్రత్యేకగా మారింది. హిందూ ముస్లింల ఐక్యతకు అద్దం పట్టి ఈ ఘటన అంతట హర్షతిరేఖలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామంలోని ఆయా యువజన సంఘాల సభ్యులు చోటును ఘనంగా సత్కరించారు.

# సాగునీటి కోసం రైతుల ఆవేదన

-సాగర్ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలి: పిల్లుట్ల రఘు



సూర్యాపేట । పాలకీడు । సెప్టెంబరు 20 । తెలంగాణ పత్రిక :

పాలకీడు మండలం కల్మటి తండాలో ఎండిపోయిన పొలాలను, రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు పరిశీలించారు. నీరు అందక పంటలు ఎండిపోతుండటంపై ఆయన రైతుల పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ.. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతుల సాగునీటి సమస్యపై వెంటనే స్పందించాలని కోరారు. ఆయకట్టు ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని, సాగర్ కాలువ ద్వారా కోమటికుంటతో పాటు పరిసర గ్రామాలకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఎంతో కష్టపడి సాగు చేసిన పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పంటలను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సాగునీటి సమస్య పరిష్కారం కోసం రైతులతో కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అవసరమైతే నియోజకవర్గవ్యాప్తంగా రైతులు, ప్రజలను కలుపుకుని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పిల్లుట్ల రఘు స్పష్టం చేశారు.

# మానవత్వాన్ని చాటిన రక్తదాత రవి

-న్యాయవాదికి సకాలంలో రక్తం అందజేత

-సంవత్సరంలో నాలుగు సార్లు రక్తదానం ప్లేట్ లెట్స్ అందజేత

కామారెడ్డి ,సెప్టెంబర్ 20, (తెలంగాణపత్రికజిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన న్యాయవాది జోగుల గంగాధర్ కు ఆపరేషన్ నిమిత్తమై ఆర్వీఎం వైద్యశాల ఒంటిమామిడి లో ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను సంప్రదించడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్కబత్తిని రవికుమార్ 43 వ సారి రక్తాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్



బాలు మాట్లాడుతూ నేటి యువతరానికి ఎంతో ఆదర్శంగా నిలుస్తూ సంవత్సరంలో నాలుగు సార్లు రక్తదానం, రెండుసార్లు ప్లేట్ లెట్స్ ను అందజేస్తూ ప్రాణదాతగా నిలుస్తున్న రవికుమార్ సేవలు ఎంతో విలువైనవి అని అన్నారు.నేటి సమాజంలో కోట్ల రూపాయల డబ్బులు ఉన్నా చిన్న సహాయం చేయాలంటే ఆలోచించే వ్యక్తులు ఉన్న సమాజంలో డబ్బుతో కొనలేని ఎంతో విలువైన రక్తాన్ని ప్రాణాలను కాపాడుతూ సేవ చేయడానికి డబ్బే అవసరం లేదని మానవత్వం ఉంటే చాలని నిరూపిస్తున్న గొప్ప వ్యక్తి రవి అని అన్నారు. యువత రక్తదానానికి ముందుకు రావాలని సకాలంలో రక్తం అందకపోతే ప్రాణాలు కోల్పోయే పరిస్థితిలో ఏర్పడతాయని అన్నారు. రక్తదాతకు అభినందనలు తెలియజేశారు.

# అర్బన్ కాలనీలో ఘనంగా అన్నదానం







-గణపతి నవరాత్రుల సందర్భంగా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం...

-ప్రముఖులు హాజరు

జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 20, (తెలంగాణ పత్రిక):

జగిత్యాల అర్బన్ కాలనీ: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల అర్బన్ కాలనీలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులు, కాలనీ ప్రజలకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడవాల జ్యోతి లక్ష్మణ్, ప్రముఖ వ్యాపారవేత్త కొండా లక్ష్మణ్ హాజరై గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అడవాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, అర్బన్ కాలనీలో గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా కాలనీలో ఐక్యత, సోదరభావం మరింత పెంపొందుతాయని అన్నారు. కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ, అర్బన్ కాలనీ ప్రజలను కలుపుకొని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. అన్నదానం గొప్ప సేవా కార్యక్రమమని, భవిష్యత్‌లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. అర్బన్ కాలనీలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం నాయకులు, సభ్యులు, యువకులు, మహిళలు, కాలనీ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పద్మశాలి సేవా సంఘం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# మారెమ్మవాడలో గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

-అన్నదాత దేశపాక కృష్ణ స్వామి వసంత కుటుంబ సభ్యులు.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 20

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మారెమ్మవాడ కాలనీలో యువ స్టార్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేశపాక కృష్ణస్వామి-- వసంత కుటుంబ సభ్యులు గణేష్ మహారాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ మండపం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా



గణేష్ మహారాజుకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. అన్నదాన కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశపాక కృష్ణస్వామి బంధుమిత్రులు, స్నేహితులు కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాద వితరణలో సహకరించారు. మహిళలు సైతం అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ మహారాజును దర్శించుకున్నారు. యువ స్టార్ యూత్ కమిటీ సభ్యులు కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమం ద్వారా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఆగమవుతున్న అన్నదాతలు

-ఈసారి కష్టంగా ఖరీఫ్ కాలం..!

-వర్షాలు లేక ఆకాశం వైపే రైతన్నల ఎదురుచూపు

కామారెడ్డి ,సెప్టెంబర్ 20, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

**వానమ్మ నీ జాడ ఎక్కడ.? అంటూ రైతులు ఆకాశం చూస్తూ వర్షం కోసం ఎదురు చూస్తున్నారు.**

**గతి తప్పుతున్న ప్రకృతి ఋతువు వలయం.?**

**ఆగమవుతున్న అన్నదాతలు ఈసారి కష్టంగా ఖరీఫ్ కాలం..!**

**రైతన్నలకు కొండంత అండ అందేనా**

**బియ్యంతో పాటు ఇతర వస్తువుల రేట్లు మరింత ప్రీమియం కానున్నాయా..?**

వానమ్మా వానమ్మా వానమ్మ ఒక్కసారన్నా వచ్చి పోమ్మా వానమ్మ అన్న చందంగా ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు కళ్ళకు అద్దం పడుతున్నాయిఎన్నడూ ఊహించలేని విధంగా వర్షాఋతువు స్థితిగతులు



నేడు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. కాలమే లేకుండా గతి తప్పుతున్న వర్షాభావ పరిస్థితులతో రైతన్నలు ఆగమవుతున్నారు. వివిధ రకాల యుద్ధాలు, కాలుష్యాలు, అమెజాన్ లాంటి అడవుల్లో కార్చిచ్చు, ఆర్కిటిక్ సముద్రం ఐస్ గడ్డలు రోజురోజుకు కరిగిపోవడం, సముద్ర తీర ప్రాంతాలు తగ్గిపోవడం, ఓజోన్ పొరకు దెబ్బ పడడం, కనికరం లేని మనుషుల పర్యవసనాల వల్ల ప్రకృతి వినాశకాన్ని చవిచూస్తున్నాం.కాలానుగుణంగా జరగాల్సిన సృష్టి రహస్యానికి గొడ్డలి పెట్టు పెడుతున్నాంసమీప భవిష్యత్తులో ఇదేవిధంగా పర్యావరణ సమతుల్యత క్షీణిస్తే ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటాయని శాస్త్రవేత్తలు, పర్యావరణ. హితులు హెచ్చరిస్తున్నారు. అభివృద్ధి ముసుగులో, ఆర్థిక స్వార్లంబన లొసుగులో కన్నతల్లి లాంటి ప్రకృతికి తెలిసి మరీ విఘాతం కలిగిస్తున్నాం.

**గతి తప్పుతున్న ప్రకృతి ఋతువు వలయం.**

సహజసిద్ధంగా ఏర్పడే ఋతువుల కాలాలు గతి తప్పిపోతున్నాయి.ఈశాన్య, నైరుతి పవనాల పరిస్థితులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. అల్పపీడనం నుంచి అధిక పీడనంకు అధిక పీడనం నుంచి అల్పపీడనంకు వ్యాప్తి చెందే పవనాలు తారుమరవుతున్నాయి.రోజురోజుకు వర్షాభావ చక్రం తలకిందులు అవుతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 20:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన శుభకార్యాలలో, నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమాల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అలాగే నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమాల్లో పాల్గొని చిన్నారులు ఆశీర్వదించి, వారి కుటుంబాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# అభిప్రాయాలు వేరు, బంధుత్వాలు ఒక్కటే

**-లెక్చరర్ ఉమాశేషా రావు వైద్య**

**కామారెడ్డి ,సెప్టెంబర్ 20,(తెలంగాణపత్రిక జిల్లా ప్రతినిధి)**

భార్యాభర్తలు ప్రతి విష యం లోనూ ఒకేలా ఉండాల్సిన అవసరం లేదుఒకరికి కాఫీ ఇష్టం మరొక రికి టీ.ఒకరి కి పెసరట్టు ఇష్టం మరొకరికి రవ్వ దోశ. ఒకరికి గలగల మాట్లాడ టం ఇష్టంమరొకరికి మౌనం. ఒకరికి నీలం రంగు ఇష్టం, మరొకరికి మెరూన్. ఒకరు తెగింపుతో ముందుకు సాగాల నుకుంటే, మరొకరు ప్రశాంత తనుఇష్టపడవచ్చు. అభిరుచులు వేరు కావచ్చు,ఆలోచనలు వేరు కావచ్చు స్వభావాలు వేరు కావచ్చుకానీ గమ్యం ఒక్క టైతే కుటుంబం అందంగా సాగుతుంది.దాంపత్యం అంటే ఒకరినిమరొకరుమార్చుకోవడం కాదు.ఒకరినొకరు అర్థం చేసుకోవడం,నువ్వు నా లాగా ఉండాలి" అనడంకాదునువ్వు నీలాగే ఉండునేను నిన్ను గౌ రవిస్తానుఅని చెప్పగలగడం.

**ఇదే నిజమైన అవగాహన.**

**జీవితంలో ప్రతి రోజూ అన్నీ మనకు నచ్చినట్టుగా జరగవు.**

చిన్నచిన్న అభిప్రాయ భేదాలు వస్తాయి. కొన్నిసార్లు మాటలు ఎక్కువవుతాయి కొన్నిసార్లు మౌనం ఎక్కువవుతుంది.కానీ ఆ సమయంలో ఎవరు గెలిచా రుఅన్నది ముఖ్యం కాదు.మ న బంధం గెలిచిందా అన్నదే ముఖ్యం ఒక కుటుంబంలో ప్రేమ ఉంటే మాటలకు విలువ ఉంటుంది.గౌరవం ఉంటే అ భిప్రాయ భేదాలు ప్రమాదం కావు.నమ్మకం ఉంటే కష్టాలు భయపెట్టవు. ఐక్యత ఉంటే పెద్ద సమస్యలు కూడా చిన్న విగా మారతాయి.కుటుంబం అంటే ఒకే ఇంట్లో ఉండటం కా దుఒకే మనసుతో నిలబడటం.




సంతోషంలో కలిసి నవ్వడం మాత్రమే కాదు,కష్టంలో ఒకరి భుజానికి మరొకరు భుజం ఇ వ్వడం.విజయం వచ్చినప్పు డు కలిసి ఆనందించడంమాత్ర మే కాదు విఫలం వచ్చిన ప్పు డు నేను ఉన్నాను అని ధైర్యం చెప్పడం. పిల్లలకు ఆస్తులు ఇవ్వడం మాత్రమే కాదుఐక్యత, గౌరవం, బాధ్యత, ప్రేమ అనే విలువల నువారసత్వంగా ఇవ్వడం.ఎందుకంటే పిల్లలు మన మాటల కంటే మన ప్రవ ర్తననుంచే ఎక్కువ నేర్చుకుంటారు. తల్లిదండ్రులు ఒకరినొకరు గౌరవించుకుంటే పిల్లలు గౌర వాన్నినేర్చుకుంటారు. తల్లిదండ్రులు సమస్యలను కలిసి పరిష్కరిస్తే పిల్లలు బాధ్యతను నేర్చుకుంటారు. తల్లిదండ్రులు భిన్నత్వాన్ని గౌరవిస్తే పిల్లలు సహనాన్ని నేర్చుకుంటారు. అందుకే బలమైన కుటుంబం అంటే సమస్యలు లేని కుటుం బం కాదు. సమస్యలు వచ్చినా కలిసి నిలబడే కుటుం బం. అభిప్రాయాలు వేరైనా విడి పోని కుటుంబం. కష్టాలు వచ్చినా ఒకరినొకరు వదిలి పె ట్టని కుటుంబ ం. కుటుంబం ఒక చిన్న ప్రపంచం.ఆ ప్రపంచంలో ప్రేమ ఉంటే ప్రశాంతతఉంటుం ది.అవగాహన ఉంటే ఆనందం ఉంటుంది. నమ్మకం ఉంటే భద్రత ఉంటు ంది. ఐక్యత ఉంటే భవిష్యతు_బలంగా ఉంటుంది.

భిన్నత్వం కుటుంబానికి బలహీనత కాదుఅది కుటుం బానికి అందం. కాఫీ,టీ వేరు కావచ్చు,పెసరట్టు,రవ్వ దోశ వేరుకావచ్చు,మాటలు,మౌనం వేరుకావచ్చు, అభిరుచులు, ఆలోచనలు వేరు కావచ్చు.కానీ ఒకరినొకరు అర్థం చేసుకునే హృదయం ఒక్కటైత ేఆకుటుంబాన్ని ఏ తుఫానూ సులభంగా కదిలించ లేదు అందుకే ప్రతి కుటుంబం ఒక విషయం గుర్తుం చుకోవాలి ఒకరిని మార్చడం కంటే ఒకరిని అర్థం చేసుకోవడం గొప్పదిగెలవ డం కంటే కలిసి ఉండటం గొప్పది వాదనలో గెలవడం కంటే బంధాన్ని గెలిపిం చడం గొప్ప దిసంపదను సంపాదించడం కంటే కుటుంబ ఐక్యతను కా పాడుకోవడం గొప్పదిచివరికి మనిషి జీవితంలో ఎంత సం పాదించాడు అన్నదా నికంటే ఎంతమంది మనసులను కలి పాడుఎంత ప్రేమను పంచా డుతన కుటుంబాన్ని ఎంత బలంగా నిలబెట్టాడు?తన పిల్లలకు ఎలాంటి విలువలను అందించాడు. అన్నదే నిజమైన విజయానికి కొలమా నం ఇష్టాలు వేరు కావచ్చుఅభిప్రాయాలు వేరు కావచ్చు ప్రయాణించే దారులు వేరు కావచ్చుకానీ చేతులు కలిపి, మనసులు కలిపి, కుటుంబాన్ని ముందుకు నడిపించడంఅన్నదే నిజ మైన జీవితం కుటుంబం కలి సుంటే మనిషికి ధైర్యం ఉంటుంది. కుటుంబం బలంగా ఉంటే సమాజం బలంగా ఉంటు ంది. కుటుంబంలో ప్రేమ ఉంటే త రాలు బలంగా ఎదుగుతాయి. కలిసి ఉండటం ఒక అలవాటు కాదుఒక బాధ్యతఒక విలువ. ఒక వరంమన ఇల్లు కేవలం నివసించే స్థలం కాకూడదు, మనసులు కలిసే స్థలంగా ఉం డాలి.అదే నిజమైనకుటుంబం. అదే నిజమైన సంపద.

# కాంచనపల్లి గణేష్ మండపం వద్ద అన్నదానం

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 20:**

వలిగొండ మండలం కాంచనపల్లి సెంటర్‌లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాత జక్క సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా వలిగొండ పీఏసీఎస్ వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా గొప్పదని అన్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన



కలిగి ఉండాలని జక్క జంగారెడ్డి సూచించారు. విఘ్నేశ్వర స్వామివారి కృపాకటాక్షా లతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు డేగల పాండు యాదవ్ పాల్గొన్నారు. కొమురెల్లి బాలకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ గంగారపు రమేష్, గ్రంథాలయ చైర్మన్ ఆదిమూలం రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు సుదర్శన్, కాసుల వెంకన్న తదితరులు హాజరయ్యారు. సీనియర్ పాత్రికేయులు పడమటి దామోదర్ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అన్నప్రసాద వితరణకు మదన్ గౌడ్‌కు ఆహ్వానం

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20:**

షాపూర్‌నగర్‌లోని శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండపం వద్ద మంగళవారం నిర్వహించనున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ ముద్దాపురం మదన్ గౌడ్ ను గణేష్ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేర కు కమిటీ సభ్యులు, ముద్దాపురం నితిన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మదన్ గౌడ్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. షాపూర్‌నగర్‌లోని భాస్కర్ హాస్పిటల్ స్ట్రెయిట్ లైన్ వద్ద శ్రీ సిద్ధి వినాయక గణేష్ కమిటీ ఆధ్వర్యంలో గణేష్



మండపాన్ని ఏర్పాటు చేశారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం భక్తు లు, స్థానిక కాలనీవాసుల కోసం అన్న ప్రసాద విత రణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యు లు తెలిపారు. ఆహ్వానానికి మదన్ గౌడ్ సాను కూ లంగా స్పందించి కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు.ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహి ంచడం తో పాటు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొం దించేలా కార్యక్రమాలు చేపడుతున్న ట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్ర మంలో భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సం ఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్ర మంలో శ్రీ సిద్ధి వినాయక గణేష్ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో టేక్మాల్ మండల బీజేపీ నేతలకు కీలక పదవులు

**-మెదక్ జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడిగా మోహన్ నాయక్**

**-సంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యునిగా వద్దే రాములు**

**టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 20:**

టేక్మాల్: టేక్మాల్ మండలానికి చెందిన బీజేపీ నాయకులకు ఉమ్మడి జిల్లాలో పార్టీ పరంగా కీలక బాధ్యతలు దక్కాయి. మెదక్ జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడిగా మోహన్ నాయక్, సంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా వద్దే రాములు నియమితులయ్యారు. పార్టీ అధిష్టానం తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మోహన్ నాయక్, వద్దే రాములును మెదక్ జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ నాయికోటి శ్యామయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపాయని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయికోటి శ్యామయ్య మాట్లాడుతూ టేక్మాల్ మండలానికి చెందిన నాయకులకు ఉమ్మడి జిల్లాలో పార్టీ పరంగా బాధ్యతలు రావడం సంతోషకరమైన విషయమన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, మండలంలోని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు



సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నూతనంగా నియమితులైన మోహన్ నాయక్, వద్దే రాములు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తామని చెప్పారు. టేక్మాల్ మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. మోహన్ నాయక్ ఎస్టీ మోర్చా ద్వారా గిరిజన ప్రాంతాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, వద్దే రాములు రైతులకు సంబంధించిన సమస్యలను పార్టీ వేదికల ద్వారా ప్రస్తావిస్తూ రైతుల సంక్షేమం కోసం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతన బాధ్యతలు పొందిన నాయకులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా లేబర్ కన్వీనర్ నాయికోటి శామయ్య, ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు సిద్ధి రాములు, టేక్మల్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు శంకర్, బీజేవైఎం జిల్లా సెక్రెటరీ మదన్ రెడ్డి, మండల్ జనరల్ సెక్రెటరీ సేనపతి, జనరల్ సెక్రెటరీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య...

**పాపన్నపేట, సెప్టెంబర్ 20:(తెలంగాణ పత్రిక)**





ఉరి వేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...మల్లంపేట గ్రామానికి చెందిన కోరబోయిన సాయిలు(41) చేపలు పడుతూ జీవితం గడుపుతున్నాడు.గత కొన్ని రోజులుగా పని చేయకుండా ఖాళీగా ఉండడంతో చిన్నపాటి అప్పులు అయ్యాయి.కాగా శనివారం మధ్యాహ్నం సమయంలో సాయిలు మద్యం సేవించి ఇంటికి రాగా భార్య ఎందుకు మద్యం తాగావు అని అడగడంతో కోపంతో ఇంటి నుంచి బయటకు వెళ్లాడు.క్షణికావేశంలో గ్రామ శివారులో ఉన్న నర్సాద్రి కుంట సమీపంలో ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఆదివారం మధ్యాహ్నం సమయంలో అటువైపు వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.మృతుడి భార్య నాగరాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## టేకులపల్లి దాటిన వెంటనే ఘోర రోడ్డు ప్రమాదం

**-సిమెంట్ లారీ ఢీకొని మహిళ దుర్మరణం.. కళ్లముందే విషాదం**

**టేకులపల్లి, సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):**

ఎల్లందు వైపు వెళ్తున్న సమయంలో టేకులపల్లి దాటిన అనంతరం ఆదివారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రత్యక్షం గా ప్రమాదాన్ని చూసిన వారి వివరాల ప్రకారం.. ఓ మోటార్‌సైకిల్‌ను వెనుక నుంచి వేగంగా వచ్చిన సిమెంట్ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ పై వెనుక కూర్చున్న మహిళ



లారీ టైర్ల కింద చిక్కుకుని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచా రం. ప్రమాద దృశ్యం అత్యంత హృదయవిదారకంగా మారింది. కళ్లముందే జరిగిన ఈ ఘటనను చూసిన వారు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రమాదం నుంచి భర్త, కూతుళ్లు ప్రాణాలతో బయటపడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తల్లిని కోల్పోయిన కుటుంబ సభ్యుల రోదనలు అక్కడున్న వారిని కలచివేశాయి. వారిని ఓదార్చేందుకు స్థానికులు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, మృతురాలి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.

## శ్రావణమాసం ముగింపు సందర్భంగా ఘనంగా మహాభోగ్ భండారో

**-గోర్ సేన, గోర్ సిక్వాడి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజలు**



**బొంరాస్ పేట్ - తెలంగాణ పత్రిక:**

మండలంలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా గోర్ సేన, గోర్ సిక్వాడి ఆధ్వర్యంలో ఆదివారం మహాభోగ్ భండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సద్గురు సేవాలాల్ మహారాజ్, మరియమ్మ యాడి ఆరాధనతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు చేపట్టారు. సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి సద్గురు సేవాలాల్ మహారాజ్‌ను స్మరించుకున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమాన్ని తిలకించారు. శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలకు ముగింపుగా మహాభోగ్ భండారో నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సంప్రదాయాలు, ఆచారాలను కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఐకమత్యంతో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావనతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దలు, మహిళలు, యువతతో పాటు భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం మహాభోగ్ భండారో నిర్వహించి హాజరైన భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమం సందర్భంగా భక్తి గీతాలు, సంప్రదాయ కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గోర్ సేన, గోర్ సిక్వాడి సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

# కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న బాలిక మిస్సింగ్ కేసు నమోదు!

తెలంగాణ/ పత్రిక (సెప్టెంబర్ 20)




పోత్కపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో గల, ఓదెల కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న బాలిక మిస్సయిన కేసు పోలీస్ స్టేషన్లో నమోదు అయింది ఎస్ఐ సనత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఓదెల కస్తూర్బా పాఠశాల లో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న బాలిక విద్యార్థిని కనబడకుండా పోయిందని బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 3: 40 గంటలకు బాలిక స్నానానికి వెళ్తుండగా చివరిసారిగా చూసానని ఉదయం 9 గంటలకు టిఫిన్ సమయంలో చూడగా బాలిక కనిపించలేదని ఉపాధ్యాయులు తెలిపారని ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా వినాయక శోభాయాత్ర

-సతీష్,సురేష్ ఆధ్వర్యంలో శోభాయాత్ర



నల్గొండ//మాడుగులపల్లి//సెప్టెంబర్ 20:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండల కేంద్రంలో తీగల సతీష్ సురేష్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక వేడుకలో ఆరవ రోజు శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర చేపట్టారు. డప్పు చప్పుళ్లు, నృత్యాలతో యువ కులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చెరుకుపల్లి రాజు హాజరై వినాయ కుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభా యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సైదమ్మ, శిరీష, నవ్య కుటుం బ సభ్యులు, స్థానిక ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ కాలనీ లో గణపతి పూజా వేడుకలు.



తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 20.

నల్లగండ్ల డివిజన్ పరిధిలో 7వ రోజు పునస్కరించుకొని నల్లగండ్ల హుడా రెసిడెన్సీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో హుడా కాలనీలో మరియు నేతాజీ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి పూజా వేడుకల్లో ముఖ్య అతిథులుగా నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ, నిర్వాహకులకు మరియు భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వాణీ నికేతన్ ఉపాధ్యాయుడు తునికి తిరుపతికి 'అక్షర కిరీటి' జాతీయ పురస్కారం

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక



మండల కేంద్రంలోని వాణీ నికేతన్ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు, ముస్కాన్ పేట గ్రామానికి చెందిన తునికి తిరుపతికి ప్రతిష్టాత్మక 'అక్షర కిరీటి' జాతీయ పురస్కారం లభించింది.శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో భద్రాచలంలోని డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయ ద్విశతాధిక కవి సమ్మేళనానికి ఆయనకు ఆహ్వానం అందింది. ఈ సమ్మేళనంలో 'మత్తు పదార్థాలకు బానిస కావొద్దు, రోడ్డు భద్రత పాటించాలి' అనే అంశాలపై కవితాగానం చేసినందుకు, ఆయన చేస్తున్న సాహిత్య సేవను గుర్తించి ఈ పురస్కారం అందించినట్లు శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ ప్రణాళిక అధ్యక్షులు డా. టి. పార్థసారథి, ఐటీడీఏ పీవో రాహుల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ పేదరికంలో ఉన్నా సాహితీ రంగాన్ని మరువకుండా సేవ చేస్తానని పేర్కొన్నారు. పురస్కారం లభించినందుకు పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు అభినందించారు.

# నూతనంగా ప్రారంభమైన మేడి క్యూర్ ఆసుపత్రిని సందర్శించిన నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ(ప్రతినిధి//సెప్టెంబర్20:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ టౌన్‌లోని జీ.వి ఆసుపత్రి వెనుక నూతనంగా ప్రారంభించబడిన మేడిక్యూర్ ఆసు పత్రిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధా ర్థ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులను కలిసి నూతనంగా ప్రారంభించిన ఆసుపత్రి గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు అందించే వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి నిర్వాహ కులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మిర్యాలగూడ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ మంచి



గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండి. ఇలియాస్ ఖాన్, సందేశీ అంజన్ రాజు, యర్రమళ్ళ దినేష్, ఎండి. అలీం, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండి. గయాస్,



షైక్ మస్తాన్,తుమ్మల ఫణి కుమార్, రమావత్ వినోద్ నాయక్, యూనుస్, వైద్యులు సమీయోద్దీన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతోనే ఆదర్శ సమాజ నిర్మాణం: సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా

కొత్తగూడెం, సెప్టెంబర్ 20:

ఆధ్యాత్మిక భావనతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించినప్పుడే పండుగల పరమార్థం నెరవేరుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.కె. సాబీర్ పాషా పేర్కొన్నారు. ఆధ్యాత్మికతతో కూడిన సేవాభావం అభినందనీయమని, అన్నదానం భిన్నవర్గాల మధ్య ఐక్యతను పెంచుతుందని ఆయన అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో ప్రత్యేక పూజలు, మహా అన్నదాన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. 50వ డివిజన్ ఎన్ఎమ్ సిసి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంతో పాటు, 30వ డివిజన్ గొల్లగూడెం, 29వ డివిజన్ ప్రగతినగర్, 26వ డివిజన్ మధురబస్తీలలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాలను కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి సాబీర్ పాషా



ప్రారంభించారు. అంతకుముందు ఆయా ప్రాంతాల్లో కొలువుదీరిన వినాయక మండపాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు, ప్రజలకు ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ.. సమష్టి తత్వానికి, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే వినాయక చవితి వేడుకల్లో అన్నదానం వంటి మహత్తర సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రజలంతా వర్గ, వర్ణ భేదాలు విడనాడి, కలసికట్టుగా ఐక్యమత్యంతో ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఆపదలో ఉన్నవారికి, పేదలకు బాసటగా నిలిచే సేవా గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్, 30వ డివిజన్ కార్పొరేటర్ దర్గయ్య, నాయకులు నేరెళ్ల శ్రీనివాస్, నేరెళ్ల సమైక్య, పి. సత్యనారాయణాచారి, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, యెర్ర రాజు, కసరబోయిన రమేష్, ఏ. లక్ష్మీనారాయణ, పసుపులేటి భరత్, పొన్నం అజయ్, సాంబ, చోటు షరీఫ్, అంజాన్ రావు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం

-రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య

మంగపేట, సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):

మంగపేట మండలం కమలాపురం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ.. 2023 డిసెంబర్ 9న ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అనేక ఆటంకాలను ఎదుర్కొంటూనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందన్నారు. ప్రభుత్వంపై కావాలనే అసత్య ప్రచారం చేసినంత మాత్రాన ములుగు నియోజకవర్గ



అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. ఏటూరునాగారం--బూర్గంపహాడ్ జాతీయ రహదారి పనులకు రూ.44 కోట్లు కేటాయించారని, ఈ పనులు దసరా నాటికి ప్రారంభం కానున్నాయని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవతో ములుగు

నియోజకవర్గానికి గిరిజన సంక్షేమ శాఖ జీఓ నంబర్ 124 ద్వారా సుమారు 927 పనులకు, ఒక్కో పనికి రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఇందులో మంగపేట మండలానికి రూ.6.80 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. మంగపేట మండలానికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మంత్రి ధనసరి అనసూయ సీతక్క చిత్రపటానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, ఎస్టీ సెల్ నాయకులతో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బమ్మెరలో ఘనంగా పోతన జయంతి భాగవత ఉద్భవ సాహిత్య ఉత్సవాలు

పాలకుర్తి సెప్టెంబర్ 20(తెలంగాణ పత్రిక):

ఆదివారం రోజున సహజ కవి బమ్మెర పోతన జయంతిని బమ్మెర పోతన స్మారక కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పోతన రచించిన భాగవతం ద్వారా అందించిన సందేశం అందుకోని ముందుకు సాగితే ఆయనకు మనం అందించే ఘన నివాళి అని ముఖ్య అతిథిగా వచ్చిన కొత్త తెలంగాణ చరిత్రబృందం సభ్యులు,అర్చకులు కె.వి.జి.కె.ఆచార్య అన్నారు.ఆత్మీయ అతిథులుగా పాల్గోన్న వ్యవస్థాపక అధ్యక్షులు సౌదామని సాహిత్య సంస్థ - కామారెడ్డి గూడెం చింత ప్రసాద్ గారు , పోతన చరిత్రను నేటి తరానికి అందించాలి పోతన స్మారక కేంద్రాన్ని త్వరగా పూర్తి చేయాలి పోతన ఆనవాళ్లను పరిరక్షించుకోవాలని అన్నారు. రామాలయ పూజారి బట్టర్ రామాచార్యులు గారు మాట్లాడుతూ పోతన వారసత్వాన్ని పరిరక్షించాలని ,పోతన పద్యాలను నేటి యువతకు,భావితరాలకు అందించేలా అడుగేయాలని




పేర్కోన్నారు.వచ్చే సంవత్సరం ఘనంగా పోతన జయంతి నిర్వహిస్తామని,కవి సమ్మేళనం ఏర్పాటు చేసి పోతన వైభవం అందరికి తెలిసెలా ముందుకు సాగుతామని గ్రామ సర్పంచ్ రమ్య ప్రశాంత్ గారు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ గారు పేర్కోన్నారు.మధురమైన పద్యాలను అందించిన పోతన గ్రామంలో మేము ఉండటం మా భాగ్యమని పోతన సాహిత్య కళావేదిక కార్యదర్శి దేవసాని ఉపేందర్, శ్రీ రామదాసు భజన మండలి మండల అధ్యక్షులు సోమ,సత్యం పేర్కోన్నారు.పోతన వైభవం




అందరికి అందేలా ప్రభుత్వం పోతన జయంతిని అధికారికంగా నిర్వహించాలని పోతన సాహిత్యకళా వేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామదాసు భజన మండలి సభ్యులు, వార్డు సభ్యులు వంగాల భాస్కర్, ఉపాధ్యాయుడు కొంగ సురేష్, యువ నాయకుడు ఉడుత నరేష్, ఉప్పలయ్య, కొమురయ్య, పెంతల బిక్షం, సోమ, నారాయణ, మారం వెంకన్న, అంజమ్మ, సోమేశ్వర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన దాసరి సంజీవ కుటుంబానికి నల్లమోతు సిద్ధార్థ పరామర్శ

మాడ్గులపల్ల//నల్గొండ//సెప్టెంబర్ 20:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాసరి నాగరాజు సోదరుడు దాసరి సంజీవ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ ఈరోజు గుర్రప్పగూడెం లోని వారి స్వగృహానికి వెళ్లి దాసరి సంజీవ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర ఇంద్రారెడ్డి, 7వ వార్డు కౌన్సిలర్ సందేశి అంజన్ రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో మధ్య గణనాథుల నిమజ్జనం

**-ముధోల్ లో ఘనంగా వినాయకుని శోభాయాత్ర**
**-డీజే సౌండ్ ల మధ్య యువకుల నృత్యాలు**

ముధోల్:20సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంతో పాటు మండలంలోని ఎడ్ బిడ్,చించాల,రాంటెక్ తదితర గ్రామంలో ఆదివారం గణనాథుల శోభయాత్ర భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఆయా యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపయ్యలను ప్రత్యేకంగా ముస్తాబుగా అందంగా అలంకరించిన ట్రాక్టర్లలో పెట్టి ఊరేగింపుగా తీసుకెళ్లారు. దీంతో గ్రామంలోని డీజే సౌండ్ ల మధ్య యువకుల నృత్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా



ఏడు రోజులు గా భక్తిశ్రద్ధలతో వినాయకుని చేతిలో ఉంచిన లడ్డు ప్రసాదాలను వేలం పాటతో పాటు లక్కీ డ్రా లో భక్తులు కైవసం చేసుకున్నారు. వినాయక శోభయాత్ర ఆఖరి రోజు కావడంతో నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. నిమజ్జన పురస్కరించుకొని పోలీసుల గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ముధోల్ సీఐ రవీందర్ నాయక్ తెలిపారు.ఇద్దరు డీఎస్పీ లు, పదిమంది సీఐలు, 20 మంది ఎస్ఐ లు,250 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తులో ఉన్నట్లు పేర్కొన్నారు. శోభ యాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు అన్వర్ అలీ ఆధ్వర్యంలో నిమజ్జనం వద్ద గజ ఈతగాళ్లతో పాటు క్రేన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

# పండుగలు సంతోషాన్నివ్వాలి..విషాదాన్ని మిగల్చకూడదు

**-క్రీడలు దేహదారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి**
**-యువత క్రీడల్లో రాణిస్తూ.. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**
**-ఎస్పై శ్రీనివాస్ గౌడ్**

పాపన్నపేట, సెప్టెంబర్ 20:(తెలంగాణ పత్రిక)

పండుగలు ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలి తప్ప..కుటుంబ సభ్యులకు విషాదాన్ని మిగల్చకూడదని పాపన్నపేట ఎస్పై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పండుగ వేళ యువత అప్రమత్తంగా ఉంటూ,ఎలాంటిఅవాంఛనీయఘటనలకుతావులేకుండాబాధ్యతగావ్యవహరించాలనిసూచించారు.ఆదివారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఉన్నత పాఠశాల మైదానం లో హనుమాన్ బాల గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్పై శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించి



క్రీడాకారులను ఉత్సాహపరి చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు కేవలం శారీరక దృఢత్వా న్నే కాకుండా మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, స్నేహభావం, నాయకత్వ లక్షణాలను పెంపొంది స్తాయని పేర్కొన్నారు.మైదానంలో యువత ఉత్సాహంగా క్రికెట్ ఆడుతుండటాన్ని చూసిఆయనఅభినందించారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. యువత తమ ప్రతిభను క్రీడల్లో చాటుకుంటూ.. సమాజానికి ఆదర్శంగా



నిలవాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా యువత, నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని నిమజ్జన సమయం లో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి సహకారంతో పండుగను ఆనందంగా, సురక్షితంగాజరుపుకోవచ్చన్నారు.టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు ఉత్సాహంగా పోటీపడగా.. యువత కేరింతలు, క్రీడాభిమానుల సందడి మధ్య క్రీడా ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది.

# మృతుల కుటుంబాలకు పద్మ దేవేందర్ రెడ్డి పరామర్శ

**-తమ్మాయపల్లి, మిన్ పూర్ లో బాధిత కుటుంబాలకు ధైర్యం**
**-పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి**

పాపన్నపేట, సెప్టెంబర్ 20:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలంలోని అమ్మాయి పల్లి, మిన్ పూర్ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాల ను మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. తమ్మాయిపల్లి గ్రామ సర్పంచ్ సక్కురు నాయక్ భార్య రుక్కీ బాయ్ శనివారం మృతి చెందిన విషయం తెలుసుకున్న పద్మాదేవేందర్ రెడ్డి తమ్మాయిపల్లి గ్రామానికి చేరుకున్నారు. రుక్కీ బాయ్ మృతదేహానికి



నివాళులర్పించి, మృతురాలి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అన్నారు. అనంతరం మిన్ పూర్ గ్రామంలో మృతి చెందిన కర్రోళ్ల హనుమయ్య కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. హనుమయ్య మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని వారు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ఈ పరమార్శ కార్యక్రమంలో తమ్మాయిపల్లి గ్రామ ఉపసర్పంచ్ అనిల్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్ రెడ్డి, నార్సింగ్ సర్పంచ్ ధారబోయిన మల్లేశం, అరికెల మాజీ సర్పంచ్ చిట్యాల కవిత రవీందర్, మిన్ పూర్ సర్పంచ్ అల్లారం ఏసు, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ కుబేరుడు, నాయకులు గోపాల్, కిరణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచులు త్రినాథరావు, స్రవంతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవలు

**-అన్నదానంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తిప్పన, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ**

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్20:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని 6, 7, 17, 18, 21వ వార్డులతో పాటు వేములపల్లి గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన వితరణ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు ప్రజలలో భక్తి, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ



సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, సందేశీ అంజన్ రాజు, వింజం శ్రీధర్, చిర్ర మల్లయ్య యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండి. షోయబ్, బల్లెం అయోధ్య, భూక్యా రాంబాబు, వల్లపట్ల వినోద్, గంట శ్రావణ్ రెడ్డి, పుట్టాల సందీప్, వంగాల



నిరంజనరెడ్డి, జావీద్, నాగవెల్లి యాదగిరి, తుమ్మల ఫణి కుమార్, యాదగిరి, వల్లెపు రామస్వామి, కొర్ర కృష్ణా కాంత్, రమావత్ వినోద్ నాయక్, జిన్నా శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, శ్రీనాద్, గుడుగు0ట్ల మధు,శివ, ఫయాజ్, వంశీ,నాగేశ్వర రావు, ఆయా వార్డుల నాయకులు, కార్యకర్తలు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ చిహ్నాల రూపకర్తగా గుర్తించాలని యామ రాజు వినతి

నంగునూరు, సెప్టెంబర్ 20(తెలంగాణ పత్రిక):

తెలంగాణ ఉద్యమ సమయంలో తాను రూపొందించిన ప్రతిపాదిత తెలంగాణ చిహ్నాలను పునః పరిశీలించి, వాటి రూపకర్తగా తనను గుర్తించాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు, తెలంగాణ ఉద్యమకారుడు యామ రాజు కోరారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనానికి టీపీసీసీ అధికార ప్రతినిధి, పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యామ రాజు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా తాను రూపొందించిన ప్రతిపాదిత తెలంగాణ



చిహ్నాల ఫైల్‌ను ఆధారాలతో హర్షవర్ధన్ రెడ్డికి అందజేశారు. గతంలో తెలంగాణ చిహ్నాలకు సంబంధించి తాను చేసిన ప్రాతినిధ్యాలనూ వివరించారు. తెలంగాణ చిహ్నాల అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, పునః పరిశీలనకు కృషి చేయాలని యామ రాజు కోరారు. అలాగే తనను చిహ్నాల రూపకర్తగా గుర్తించే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. యామ రాజు అభ్యర్థనపై హర్షవర్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు యామ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీటీజేఏసీ రాష్ట్ర నాయకులు నాగులవంచ చంద్రశేఖర్ రావు, బత్తి రాజు శశి యాదవ్, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి, పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంప గోవర్ధన్ రెడ్డి, మధు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆనంద రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు ఉపాధ్యాయ నాయకులు బోడ ప్రవీణ్, బండి నరసింహులు, మెతుకు పరమేశ్వర్ రెడ్డితో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ చిహ్నాల రూపకల్పనకు సంబంధించిన తన వాదనపై ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలని యామ రాజు కోరడం ఈ సమావేశంలో ప్రధాన అంశంగా నిలిచింది.

# పిడుగు పాటు కలకలం

తానూర్:20సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని నయాబాదీలో ఆదివారం 4గంటల ప్రాంతంలో ఉరుములు మెరుపులు భయా ందోళనకు గురి చేశాయి. అదేసమ యంలో నజీర్ అనే వ్యక్తి ఇంటి పక్కన పిడుగు పడింది. దీని ప్రభా వంతో నజీర్ ఇల్లు ఒక వైపు గోడ ధ్వంసం అయింది. ఇంట్లోని ఫ్యా న్లు టీవీ, విద్యుత్ తీగలు, పరికరా లు కాలిపోయాయి నాట్లు బాధితు డు తెలిపారు.

## మాలల భవిష్యత్తు కోసం మండల స్థాయి ఐక్యవేదిక సమావేశం




గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 20

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున ఐక్యవేదిక మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు మాల మాల జాతి రోస్టర్ నిదానంలో మాల జాతి భవిష్యత్ కార్యాచరణ నూతన కమిటీ ఎన్నిక మొదలైన విషయాలపై సుధీర్ఘంగా చర్చించడం జరిగిందని వారు తెలిపారు అనంతరం మండల ఐక్యవేదిక నూతన కమిటీ అధ్యక్షులుగా ఎడబోయిన రాజు ఉపాధ్యక్షులుగా దోసల కార్తీక్ ప్రధాన కార్యదర్శిగా పల్నాటి దేవరాజు సహాయ కార్యదర్శులుగా ఎగదండి అర్జున్ మంత్రి అంజయ్య కరికే బాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇట్టి కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు తుంగ శివరాజ్ ఉపాధ్యక్షులు జక్కుల యాదగిరి బుర్కా గోపాల్ ఎంప్లాయ్ అసోసియేషన్ పిట్టల దేవరాజు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు ఉత్తంకుమార్ ఎస్ జి టి టీచర్ జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రతినిధులు రెడ్డిమల్ల రాజనర్స్ మల్యాల రాజువీర్ ఎడబోయినా రాజు దోసల ఉపేంద్ర ఎగదండి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు

## ఇల్లంతకుంట గంగాధర క్షేత్రంలో కుంకుమ పూజ



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక

మండల కేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్రంలో ఆదివారం కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. క్షేత్ర వ్యవస్థాపకులు, ఉప సర్పంచ్, పురోహితుడు మూగ నాగరాజు పంతులు ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా గ్రామస్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

# తెలంగాణ జర్నలిస్టుల జేఏసీ జిల్లా అధ్యక్షుల నియామకం

సూర్యాపేట, సెప్టెంబర్ 20, తెలంగాణ పత్రిక :



తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేజేఏసీ)లో పలువురిని జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ ఈ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుంగ చాందిని తెలిపారు. నూతనంగా నియమితులైన జిల్లా అధ్యక్షులు తమ హోదాలో తక్షణమే అధికారిక బాధ్యతలు చేపట్టాలని ఆమె కోరారు. జేఏసీ నియమ నిబంధనలను పాటిస్తూ, క్రమశిక్షణతో పనిచేయడంతో పాటు సంస్థ చేపట్టే తదుపరి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా అధ్యక్షులుగా నియమితులైన వారికి ఈ సందర్భంగా జేఏసీ నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## సొంత నిధులతో గ్రామ పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టిన చౌదరిగుడ పాలకవర్గం.



రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం చౌదరిగుడ గ్రామంలో చెట్లు చెదారం పేరుకుపోవడంతో అందులో నుంచి పాములు సంచరిస్తున్నట్లు పాలక వర్గానికి స్థానిక గ్రామ ప్రజలు తెలియజేయడంతో చౌదరిగుడ పాలకవర్గ సభ్యులు తమ సొంత నిధులతో ఇళ్ల మధ్యలో పేరుకుపోయిన చెట్లను పొదలను జెసిబి ని పెట్టి తొలగించి శుభ్రపరచడంతో స్థానిక ప్రజలు పాలకవర్గం చూపిన శ్రద్ధ పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు. సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ ఇంటి ప్రక్కన చెత్తని పరవేయకుండా చెత్తని గ్రామపంచాయతీ చెత్త వాహనం వచ్చినప్పుడు చెత్తను ఇవ్వాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రజలందరి బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలో చౌదరిగుడ గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం, ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్, వార్డు సభ్యులు మామిళ్ళ మల్లేష్ యాదవ్, కుమ్మరి పెంటయ్య, బక్క సుధాకర్, బక్క రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ.



జయశంకర్ భూపాలా పల్లి జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక ) సెప్టెంబర్, 20

జయశంకర్ భూపాలా పల్లి మొగుళ్లపల్లి మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన కరట్లపల్లి నాగరాజు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకున్నాడు, ఈ క్రమంలో మెట్టుపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే... కరట్లపల్లి నాగరాజుకు సీఎం రిలీఫ్ ఫండ్ 1,40,000 మంజూరు చేయించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు ఆదివారం బాధితుడు కరట్లపల్లి నాగరాజుకు మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బాధితుడికి చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధితుడు కరట్లపల్లి నాగరాజు మాట్లాడుతూ తనకు ఆర్థిక సహాయం కోసం సహకరించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యకర్తలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంద సుధాకర్, మెట్టుపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




రాయికల్ సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక):

రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామంలో యువ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్, జిల్లా జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ విజయ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఆరోగ్యవంతులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, అత్యవసర పరిస్థితుల్లో రక్తదాతల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. శిబిరంలో 32 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదాతలకు నిర్వాహకులు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యువ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సుధాకర్, వినోద్,రఘు,రాఘవ్,మహేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉత్తమ పట్టు రైతుగా రాగుల రాజు

-రాష్ట్రస్థాయి అవార్డు ప్రదానం చేసిన కేంద్ర పట్టు బోర్డు

-అవార్డు అందించిన కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరి రాజ సింగ్

నంగునూరు, సెప్టెంబర్ 20(తెలంగాణ పత్రిక):



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం ముండ్రాయి గ్రామానికి చెందిన పట్టు రైతు రాగుల రాజుకు అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ ఉత్తమ పట్టు రైతుగా ఆయన రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఆదివారం నిర్వహించిన కేంద్ర పట్టు బోర్డు(సెంట్రల్ సిల్క్ బోర్డు) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. కేంద్ర జౌళి శాఖా మంత్రి గిరిరాజ్ సింగ్ చేతుల మీదుగా రాగుల రాజు అవార్డును స్వీకరించారు. సెంట్రల్ సిల్క్ బోర్డు(కేంద్ర పట్టు బోర్డు) 77 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. పట్టు పరిశ్రమ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న రైతులు, అధికారులు, ప్రతినిధులను ఈ సందర్భంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్రం తరఫున ఉత్తమ పట్టు రైతుగా రాగుల రాజును ఎంపిక చేశారు. పట్టు సాగులో ఆయన చేస్తున్న కృషి, నిబద్ధతకు ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది. కేంద్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి కుమారి శోభా కరంద్లాజే కార్యక్రమంలో పాల్గొన్నారు, పార్లమెంట్ సభ్యురాలు లక్ష్మీ నారాయణ్ భారత ప్రభుత్వ టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి పద్మిని సింగ్లా, సెంట్రల్ సిల్క్ బోర్డు సభ్య కార్యదర్శి, ఐఎఫ్ఎస్ అధికారి శివకుమార్, తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ కార్యదర్శి, సంచాలకురాలు యాస్మిన్ బాషా, తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖకు జాయింట్ డైరెక్టర్(సంయుక్త సంచాలకురాలు) లత తదితరుల సమక్షంలో కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ(జౌళిశాఖ) మంత్రి గిరిరాజ్ సింగ్ రాగుల రాజుకు అవార్డు అందించారు. రాగుల రాజు పట్టు సాగులో ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు. పట్టు రైతుగా ఆయన చూపుతున్న కృషికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించింది. ఒక సాధారణ గ్రామీణ రైతుకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సెంట్రల్ సిల్క్ బోర్డు ద్వారా రాష్ట్ర స్థాయి అవార్డు దక్కడం పట్ల ముండ్రాయి గ్రామస్థులు, నంగునూరు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాగుల రాజుకు లభించిన ఈ గౌరవం సిద్దిపేట జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. పట్టు సాగు చేస్తున్న ఇతర రైతులకు కూడా ఈ అవార్డు ప్రోత్సాహం, స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.. అగ్నిమాపక భవనానికి శంకుస్థాపన చేసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలా పల్లి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) సెప్టెంబర్, 20





భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన 27 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.37,64,600 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా, ఆసుపత్రుల్లో అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అలాగే భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న భూపాలపల్లి అగ్నిమాపక శాఖ భవనానికి భూపాలపల్లి మున్సిపాలిటీ (11 వ వార్డు) వేషాలపల్లి పరిధిలోని భాస్కర్‌గడ్డలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే వెళ్ళే విధంగా జిల్లా కేంద్రంలో మరియు మండలాల్లో ప్రమాదం జరిగిన వెంటనే వెళ్ళే విధంగా ఉండేందుకు పర్మినెంట్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టటామ్ జరుగుతుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్ల బండిపై విఘ్నేశ్వరుడి పయనం

## నాటి స్వచ్ఛమైన భక్తికి నిలువుటద్దం.!

తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ:



కాలం మారుతున్న కొద్దీ పండుగల నిర్వహణ తీరుతెన్నులు కూడా శరవేగంగా మారిపోతున్నాయి. ఒకప్పుడు పండుగ అంటే భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మికత కలబోతగా ఉండేది. కానీ నేటి డిజిటల్ యుగంలో ఆర్భాటాలు, హంగామాలు పెరిగిపోయి పండుగల వెనుక ఉన్న అసలైన ఆత్మ మరియు సంస్కృతి క్రమంగా కనుమరుగవుతున్నాయి. మన పాత తరం నిమజ్జన పద్ధతులను, నేటి ఆధునిక పోకడలను ఒకసారి పరిశీలిస్తే మనం ఏ సంస్కృతిని వదిలేస్తున్నామో స్పష్టంగా అర్థమవుతుంది.

**నాటి ప్రశాంతత మరియు భక్తి శ్రద్ధల ఊరేగింపు:**

ఒకప్పుడు గణనాథుని నిమజ్జన ఊరేగింపు అంటే గ్రామీణ శోభతో విలసిల్లేది. పచ్చని ఎడ్ల బండిని రంగురంగుల పువ్వులతో అలంకరించి, దానిపై బొజ్జ గణపయ్యను ప్రతిష్టించి ఊరంతా ప్రశాంతంగా ఊరేగించేవారు. మంగళవాయిద్యాలు, భజన కీర్తనలు, కోలాటాల నడుమ సాగే ఆ ఊరేగింపులో ప్రతి ఒక్కరి ముఖంలోనూ పవిత్రమైన భక్తి భావన ఉట్టిపడేది. గ్రామంలోని ప్రతి ఇంటి ముందు ఆగి హారతులు పడుతూ, కొబ్బరికాయలు కొడుతూ లంబోదరుడిని సాగనంపే ఆ క్షణాలు ఎంతో మనోహరంగా ఉండేవి. ఎడ్ల బండి సాగే ఆ నిశ్శబ్ద ప్రయాణంలో ఎలాంటి శబ్ద కాలుష్యాలు, హడావుడులు ఉండేవి కావు.

**నేటి ఆర్భాటాలు మరియు శబ్ద కాలుష్యాల హోరు:**

అదే నేటి కాలంలో చూస్తే దృశ్యం పూర్తిగా మారిపోయింది. దేవుని నిమజ్జనం అనే పవిత్ర కార్యం కాస్త డీజే సౌండ్ల పోటీగా, ఆడంబరాల ప్రదర్శనగా మారిపోతోంది. చెవులు చిల్లులు పడేలా హోరెత్తించే డీజే శబ్దాలు, కళ్లు మిరుమిట్లు గొలిపే డిస్కో లైట్లు, సంప్రదాయానికి దూరంగా నడిరోడ్డుపై యువత చేసే విపరీతమైన డాన్సులు, మద్యం మత్తులు.. ఇవే నేటి నిమజ్జనాల్లో ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. భక్తి స్థానంలో ఆర్భాటం, ప్రశాంతత స్థానంలో శబ్ద కాలుష్యం రాజ్యమేలుతున్నాయి.

**మన బాధ్యత:**

ఎడ్ల బండిపై గణనాథుడిని తీసుకెళ్తున్న ఈ సజీవ దృశ్యం మన పూర్వీకులు మనకు అందించిన అమూల్యమైన సంస్కృతిని గుర్తుచేస్తోంది. పర్యావరణానికి హాని కలగకుండా, తోటి జీవులకు ఇబ్బంది లేకుండా, అత్యంత భక్తిశ్రద్ధలతో పండుగలను జరుపుకోవడమే నిజమైన పూజ. ఆడంబరాలను పక్కనబెట్టి మన పూర్వీకుల స్వచ్ఛమైన ఆచార సాంప్రదాయాలను కాపాడుకుంటూ, రాబోయే తరాలకు ఆ పవిత్రమైన సంస్కృతిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఎంతైనా ఉంది.

## సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం

## నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.!

తెలంగాణ పత్రిక సిరిసిల్ల



తెలంగాణ చేనేత రంగానికి గుండెకాయ వంటి సిరిసిల్ల గడ్డపై మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు రాష్ట్ర రాజకీయ ప్రముఖులు, చేనేత రంగానికి చెందిన ఉన్నతాధికారులు ముఖ్య అతిధులుగా విచ్చేసి నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ హ్యాండ్లూమ్స్ కార్పొరేషన్ అధ్యక్షులు దూడం వెంకటరమణ, అదే కార్పొరేషన్ వైస్ చైర్మన్ జక్కని అనిత, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. సిరిసిల్ల చేనేత కార్మికులు, వస్త్ర వ్యాపారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. నేతన్నలకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం, ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ సదుపాయం కల్పించడం ద్వారా సిరిసిల్లను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని భరోసా ఇచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యవర్గం వ్యాపారుల సంక్షేమం కోసం, సంఘం అభివృద్ధి కోసం ఐక్యతతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా సిరిసిల్లలో చేనేత రంగానికి సువర్ణావకాశాలు రాబోతున్నాయని స్థానిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# తెలంగాణ జర్నలిస్టు జేపీసీ 9 జిల్లాల అధ్యక్షుల నియామకం

-ఉత్తర్వులు జారిచేసిన జేపీసీ చైర్మన్ తొగరి కరుణాకర్

ఉమ్మడిఆదిలాబాద్‌బ్యూరోసెప్టెంబర్20(తెలంగాణ పత్రిక):

తెలంగాణ జర్నలిస్టు జేపీసీ నుండి 9 జిల్లాల అధ్యక్షులుగా నియమితులయ్యారు. రాష్ట్ర జేపీసీ చైర్మన్ తొగరి కరుణాకర్, ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా నుండి కంపాటి శ్రీనివాసరావు, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుగా విస్లావత్ దశరథ్, వనపర్తి జిల్లా అధ్యక్షులుగా జి. రవి, ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా గుగులోతు బావుసింగ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా బానోతు రవీంద్రనాథ్, వరంగల్ జిల్లా అధ్యక్షులుగా వల్లి ప్రశాంత్, నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా చింతపండు నర్సయ్య, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా అబ్బా కరుణాకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా రెడ్డిమల్ల సత్యంలను నియమిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేశారు. సమాజ సేవ కోసం అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటూన్న జర్నలిస్టులకు సమతుల్య న్యాయం జరగడం లేదని, అలాగే వివిధ శాఖలకు ఎమ్మెల్సీలు ఉన్నట్లే జర్నలిస్టుల కూడా గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీలు ఇవ్వాల్సిందేనని చైర్మన్ ఉత్తర్వులో పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై శాసనమండలిలో గళం వీప్పేందుకు గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీలు ఇచ్చినట్లయితే జర్నలిస్టులకు సమన్వయ న్యాయం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్సీ సాధనే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరూ తెలంగాణ జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ లో (జేఏసీలో) చేరాలని పిలుపునిచ్చారు. త్వరలో జరిగే హైదరాబాద్ కేంద్రంగా జర్నలిస్టుల సమరభేరి కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొని మన డిమాండ్లు నెరవేరేవరకు పోరాటం చేయాలని తెలిపారు. మాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పిన జేపీసీ చైర్మన్, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# త్రిబుల్ ఆర్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

-బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నర్సింహా ముదిరాజ్ సంఘం గ్రామం.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 20.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంఘం గ్రామంలో బీజేపీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ మీడియాతో మాట్లాడారు. గౌరెల్లి--భద్రాచలం నేషనల్ హైవే నిర్మాణం కోసం పోచంపల్లి, వలిగొండ మండలాల్లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. భూసేకరణ పరిహారాన్ని అర్బిట్రేషన్ ద్వారా పునఃపరిశీలించి రైతులకు సముచిత న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎకరాకు సుమారు రూ.11 లక్షల నుంచి రూ.29 లక్షల వరకు మాత్రమే నష్టపరిహారం అందిస్తున్నారని తెలిపారు. అదే భూములకు బహిరంగ మార్కెట్‌లో ఎకరాకు రూ.కోటి నుంచి రూ.3 కోట్ల వరకు విలువ ఉందని పేర్కొన్నారు. రైతులకు కనీసం రూ.38 లక్షల నుంచి రూ.1.20 కోట్ల వరకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పోచంపల్లి, వలిగొండ మండలాల్లోని భూబాధిత రైతుల పరిహారాన్ని ప్రస్తుత మార్కెట్ విలువల ఆధారంగా పునఃపరిశీలించాలని అన్నారు. భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన, సముచితమైన పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. భూములు కోల్పోతున్న రైతుల సమస్యలను అధికారులు, ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు వారి సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని మంద నరసింహ ముదిరాజ్ తెలిపారు.

# నిర్మల్‌లో స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో క్యాథ్ ల్యాబ్ సెంటర్ ప్రారంభం

-ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన కూచాడి శ్రీహరిరావు

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)



నిర్మల్ పట్టణంలోని స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాథ్ ల్యాబ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు ముఖ్య అతిథిగా హాజరై క్యాథ్ ల్యాబ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు మరియు సిబ్బంది శ్రీహరిరావుకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం క్యాథ్ ల్యాబ్‌లో అందుబాటులో ఉండనున్న వైద్య సేవలు, ఆధునిక పరికరాలు, చికిత్స విధానాల గురించి వైద్యులు వివరించారు. డాక్టర్ నాలం శశికాంత్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ క్యాథ్ ల్యాబ్ ద్వారా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. గుండెకు సంబంధించిన పరీక్షలు, అవసరమైన వైద్య విధానాలు, అత్యవసర సమయంలో మెరుగైన సేవలు అందించేందుకు క్యాథ్ ల్యాబ్ ఉపయోగపడుతుందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా కూచాడి శ్రీహరిరావు మాట్లాడుతూ నిర్మల్ పట్టణంలో అధునాతన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ముఖ్యంగా గుండె సంబంధిత వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గేలా స్థానికంగా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. క్యాథ్ ల్యాబ్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్ నాలం శశికాంత్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, నిర్వాహకులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర సేవకు 'అక్షర కిరీటి'





సూర్యాపేట కవి పోతుగంటి వీరాచారికి జాతీయ ప్రతిభా పురస్కారం

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 20,సూర్యాపేట :

తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళల పరిరక్షణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చేస్తున్న కృషికి సూర్యాపేటకు చెందిన ప్రముఖ కవి, రచయిత, సామాజిక కార్యకర్త పోతుగంటి వీరాచారికి జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. 'అక్షర కిరీటి' జాతీయ ప్రతిభా పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని డాక్టర్ పాలరాజు ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం ఈ పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'భద్రాద్రి కవితల పండగ', 176వ ద్విశతాధిక కవి సమ్మేళనం, అక్షర కిరీటి పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించారు. తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం, సాహిత్యం, కళల పరిరక్షణకు చేస్తున్న కృషిని పరిగణనలోకి తీసుకుని పలువురు కవులు, రచయితలను జాతీయ ప్రతిభా పురస్కారాలకు ఎంపిక చేశారు. ఇందులో భాగంగా పోతుగంటి వీరాచారిని ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జాతీయ ప్రణాళిక అధికారి డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో సాహిత్యానికి ప్రాధాన్యం తగ్గుతున్నప్పటికీ అక్షరాన్ని సాధనంగా చేసుకుని తెలుగు సాహిత్య రంగంలో వీరాచారి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తన రచనల ద్వారా సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తూ తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 200 మందికి పైగా కవులు, రచయితలు హాజరయ్యారు. మహాకవి శ్రీనాథుని వారసులైన డాక్టర్ కావూరి శ్రీనివాసశర్మ, పాలరాజు ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ వరలక్ష్మి చేతుల మీదుగా పోతుగంటి వీరాచారికి 'అక్షర కిరీటి' జాతీయ ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. జ్ఞాపిక, శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. వీరాచారిని పలువురు కవులు, సాహితీ అభిమానులు అభినందించారు.

## మెగా జాబ్ మేళా విజయవంతానికి కృషి చేసిన కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృతజ్ఞతలు



సూర్యాపేట ,కోదాడ, సెప్టెంబర్ 20, తెలంగాణ పత్రిక :

కోదాడలోని సీసీ రెడ్డి కాన్వెంట్ ప్రాంగణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతం కావడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కమిటీల బాధ్యులకు కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జాబ్ మేళా విజయవంతంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్, మండల, పట్టణ, గ్రామ, వార్డు అధ్యక్షులు, ఆయా కమిటీల బాధ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, గ్రాూజా చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల బాధ్యులు, మహిళా, యువజన, NSUI కమిటీ సభ్యులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, శ్రేయోభిలాషులు, మిత్రులు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. యువతకు ఉద్యోగ అవకా శాలు కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాకు సహకరించి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరి సహకారం అభినందనీయమని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు.

## వినాయక మండపాల వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం



రేగోడు, తెలంగాణ పత్రిక ,సెప్టెంబర్ 20:

మండల కేంద్రమైన రేగోడు లోని బసవ గణేష్ మండపం, బజరంగ్దళ్ వినాయక మండపం, తో పాటు మరో వినాయక మండపాశీ వద్ద ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఆయా మండపాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు. సుభాష్, నిఖిల్, వివేక్, విశాల్, శ్రీకాంత్, మహేష్, అనిల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## కొత్తపల్లిలో సహకార సంఘంలో సభ్యత్వం నమోదు ప్రారంభం

-చైర్మన్ డాక్టర్ వేణి గళ్ళ సునీల్ కుమార్ చౌదరి

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 20



కోటగిరి మండలంలోని కొత్తపల్లి సహకార సంఘం పరిధిలో ఉన్న గ్రామ రైతులకు సోసైటీ సభ్యత్వం పొందుటకు అవకాశం కల్పించడం జరిగిం దని ఆయన అన్నారు. ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియ సంఘ పరిధిలో ఉన్న గ్రామాల రైతులందరూ సద్వినియోగ చేసుకోవాలన్నారు. సభ్యత్వం పొందాలని ఆసక్తి ఉన్న రైతులు కొత్తపల్లి సహకార సంఘ సిబ్బందికి సంప్రదించాలని ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షులు డాక్టర్ వేణిగళ్ళ సునీల్ కుమార్ చౌదరి రైతులకు కోరారు.